# పౌలు వేదాంతశాస్త్రము యొక్క మూలాంశములు

## రెండవ పాఠము

## పౌలు మరియు గలతీయులకు వ్రాసిన పత్రిక

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము........................................................................................ 1
నేపథ్యము........................................................................................ 2
మొదటి యాత్ర........................................................................................ 3
సమస్యలు........................................................................................ 5
అన్యజనుల ప్రవేశము........................................................................................ 5
అబద్ధ బోధకులు........................................................................................ 6
నిర్మాణము మరియు విషయములు........................................................................................ 10
పీఠిక & చివరి మాటలు (1:1-5)........................................................................................ 11
సమస్య యొక్క పరిచయం (1:6-10)........................................................................................ 11
చారిత్రిక కథనములు (1:11-2:21)........................................................................................ 12
పిలుపు మరియు తర్ఫీదు (1:11-17)........................................................................................ 13
నాయకులతో కలుసుకొనుట (2:1-10)........................................................................................ 14
పేతురుతో వివాదము (2:11-21)........................................................................................ 15
వేదాంతశాస్త్ర ఆధారములు (3:1-4:31)........................................................................................ 16
ఆరంభ అనుభవము (3:1-5)........................................................................................ 17
అబ్రాహాము విశ్వాసము (3:6-4:11)........................................................................................ 17
ప్రస్తుత అనుభవము (4:12-20)........................................................................................ 22
అబ్రాహాము భార్యలు మరియు కుమారుడు (4:21-31)........................................................................................ 23
ఆచరణాత్మక ఉపదేశములు (5:1-6:10)........................................................................................ 25
క్రీస్తునందు స్వాతంత్ర్యము (5:1-15)........................................................................................ 25
పరిశుద్ధాత్మ శక్తి (5:16-26)........................................................................................ 27
దైవిక తీర్పు (6:1-10)........................................................................................ 27
వేదాంతశాస్త్ర దృక్పథములు........................................................................................ 28
క్రీస్తు........................................................................................ 30
సువార్త........................................................................................ 31
ధర్మశాస్త్రము........................................................................................ 32
క్రీస్తుతో ఐక్యత........................................................................................ 35
పరిశుద్ధాత్మ........................................................................................ 37
నూతన సృష్టి........................................................................................ 38
ముగింపు........................................................................................ 39



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## ఉపోద్ఘాతము

ఏదో ఒక సందర్భములో, చాలామంది తల్లిదండ్రులు ఒకటి, రెండు బొమ్మలను తీసుకొని పిల్లలతో ఆడుటకు ప్రయత్నిస్తారు, మరియు కనీసం కొంతమట్టుకైనా వారు కూడా పిల్లల వలె వ్యవహరించుటకు ప్రయత్నిస్తారు. ఇది సర్వసాధారణంగా జరుగు విషయం. అయితే పెద్దలైనవారు ప్రతి రోజు, రోజంతా పిల్లల బొమ్మలను తీసుకొని అదుపులేకుండా వాటితో ఆడుకొనుట చాలా వింతగా ఉంటుంది. మన స్నేహితులలో ఒకరు అలా చేయుట మనము గమనించినప్పుడు, "నీవు చిన్న పిల్లవానివి కాదు; పిల్లల వలె వ్యవహరించుట మానుకో" అని వారితో అంటాము.

అపొస్తలుడైన పౌలు తన పరిచర్య ఆరంభములో ఈ విధమైన పరిస్థితినే ఎదుర్కొన్నాడు. అతడు గలతీయ ప్రాంతములో ఉన్న యూదులకు మరియు అన్యులకు క్రీస్తును గూర్చిన సువార్తను ప్రకటించి, సంఘములను స్థాపించాడు. క్రీస్తు చరిత్రలోని చివరి లేక అంత్య దినములను ఆరంభించి, దేవునితో పరిపక్వ అనుబంధములోనికి వారిని నడిపించాడని అతడు వారికి బోధించాడు. అయితే పౌలు వారిని విడిచివెళ్లిన తరువాత, అబద్ధ బోధకులు క్రీస్తు రాక మునుపు ఇశ్రాయేలు అనుసరించిన మార్గముల తట్టు వెనుదిరుగునట్లు గలతీయ ప్రాంత సంఘములలోని అనేకమందిని శోధించారు. కాబట్టి, "మీరు ఇప్పుడు క్రీస్తునందు ఆత్మీయముగా పెద్దలైయున్నారు; పిల్లల వలె వ్యవహరించుట మానుకోండి" అని ధృడముగా హెచ్చరించుటకు అతడు ఈ పత్రికను గలతీయ సంఘములకు వ్రాశాడు.

పౌలు వేదాంతశాస్త్రము యొక్క మూలాంశములు అను మన పాఠ్య క్రమములో ఇది రెండవ పాఠము, దీనికి మనము *"పౌలు మరియు గలతీయులకు వ్రాసిన పత్రిక"* అను పేరు పెట్టాము. ఈ పాఠంలో, గలతీయ సంఘములు యూదా మతము యొక్క ఆచారములలోనికి వెనుదిరిగి వెళ్లునట్లు శోధింపబడిన కొన్ని విధానములను మనము చూద్దాము. మరియు అంత్య దినములలో క్రీస్తు వారిని దేవుని ఆశీర్వాదములలోనికి నడిపించాడు అని వారికి జ్ఞాపకము చేస్తూ, వెనుదిరికి-చూచే ఈ క్రైస్తవులకు పౌలు ఏ విధముగా స్పందించాడో కూడా మనం చూడబోవుచున్నాము.

మన మునుపటి పాఠములో, పౌలు వేదాంతశాస్త్రమునకు ఒక మూలాంశము అతని యుగాంతశాస్త్రము — అనగా యేసు ఇశ్రాయేలు యొక్క మెస్సీయ అను మరియు యేసు భూమి మీద దేవుని రాజ్యము యొక్క అంత్య దినములను లేక చివరి దినములను ఆరంభించాడు అని అతడు కలిగియుండిన గట్టి నమ్మకము — అని మనము చూశాము. పాత నిబంధనను ప్రవచనం ఆధారంగా, మెస్సీయ వచ్చినప్పుడు ఆయన దేవుని రాజ్యమును ఒకేసారి తీసుకువస్తాడు అని పౌలు దినములలోని ప్రతి నమ్మకమైన యూదుడు విశ్వసించాడు. మరియు, యేసు బోధనలను అనుసరించి, ఆయన మొదటి రాకడలో క్రీస్తు అంత్య దినములను ఆరంభించినప్పుడు దీనిని చేయుట మొదలుపెట్టాడని పౌలు

బోధించాడు. అయితే దేవుని రాజ్యము సర్వలోకములో వ్యాపింపబడుట కొనసాగు కాలము వస్తుంది అని కూడా అతడు బోధించాడు. మరియు చివరిగా, అంత్య దినముల యొక్క ముగింపులో, క్రీస్తు యొక్క రెండవ రాకడలో మాత్రమే క్రీస్తు సృష్టి యొక్క మార్పును పూర్తి చేస్తాడు.

అనేకమంది క్రైస్తవులు ఇట్టి క్రైస్తవ బోధను బట్టి సందిగ్ధపడతారు అని గ్రహించుట చాలా సులభం. ఏ విధముగా అంత్య దినములు ఇప్పటికే వచ్చియున్నవి? ఏ విధముగా అవి ఇంకను రాలేదు? *మనము చూడబోవుచున్నట్లు, క్రీస్తు అప్పటికే సాధించిన విషయములను తక్కువ అంచనా వేయునట్లు గలతీయులు శోధింపబడ్డారు.*

పౌలు మరియు గలతీయులకు వ్రాసిన పత్రిక పై మన అధ్యయనం మూడు భాగాలుగా విభజించబడుతుంది. మొదటిగా, పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును చూద్దాము. రెండవదిగా, అతని పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములను క్రోడీకరిద్దాము. మరియు మూడవదిగా, పౌలు యొక్క కేంద్ర వేదాంతశాస్త్ర దృక్పథముల నుండి — అనగా అంత్యదినములపై లేక యుగాంతశాస్త్రముపై అతని దృక్కోణముల నుండి — ఈ పత్రికలోని విషయములు వెలువడిన విధానమును పరిశీలన చేద్దాము. పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మొదటిగా చూద్దాము.

## నేపథ్యము

పౌలు తన పత్రికలన్నీ ఒక ప్రాంతము నుండి మరొక ప్రాంతముకు ప్రయాణించుచుండగా వ్రాశాడు. ఫలితంగా, అతడు సంక్షేపమైన వేదాంతశాస్త్రమును ప్రధానముగా వ్రాయలేదు. బదులుగా, పలు సమయములు మరియు స్థలములలో క్రీస్తు అనుచరులు ఎదుర్కొనిన సమస్యలను పరిష్కరించుటకు అతడు తన పత్రికలను వ్రాశాడు. కాబట్టి, పౌలు గలతీయులకు వ్రాసిన విషయాలను అర్థం చేసుకొనుటకు, పౌలు దినములలో గలతీయ ప్రాంతము యొక్క చారిత్రిక పరిస్థితిని గూర్చిన కొన్ని మౌలిక ప్రశ్నలకు జవాబులిచ్చుట అవసరమైయున్నది. గలతీయ సంఘములకు పౌలు ఎప్పుడు వ్రాశాడు? ఈ పత్రికలో అతడు ఎలాంటి సమస్యలను గూర్చి మాట్లాడాడు?

గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మనము రెండు విధానములలో చూద్దాము. మొదటిగా, పౌలు తన మొదటి మిషనరీ యాత్రలో గలతీయులతో కలిగియున్న పరిచయమును సమీక్షించుదాము. మరియు రెండవదిగా, పౌలు ఈ పత్రిక వ్రాయుటకు అతనిని ప్రోత్సహించిన కొన్ని నిర్దిష్ట సమస్యలను ప్రస్తావిద్దాము. పౌలు మొదటి మిషనరీ యాత్ర యొక్క నేపథ్యమును చూస్తూ ఆరంభిద్దాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

## మొదటి యాత్ర

అపొస్తలుల కార్యములు 13-14లో పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్రను గూర్చి మనం చదువుతాము. గలతీయ ప్రాంతములో క్రీస్తు సువార్తను ప్రకటించుచు, సంఘములను స్థాపించుచున్న సమయములో పౌలు మరియు అతని సహచరుడైన బర్నబా తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కున్నారు అని స్పష్టమవుతుంది. విచారకరముగా, యేసే మెస్సీయ అని నమ్ముటకు నిరాకరించిన పౌలు తోటి యూదుల నుండి ఎక్కువ వ్యతిరేకత ఎదురైయ్యింది. అయితే ఈ ప్రత్యర్థులు పౌలు, బర్నబాలను మాత్రమే ఇబ్బందిపెట్టలేదు. పౌలు, బర్నబాలు ఆ ప్రాంతమును విడిచి వెళ్లిన తరువాత, సంఘములోని యూదా బోధకులు గలతీయ విశ్వాసులను కొన్ని యూదా ఆచారములను అనుసరించమని బలవంతము చేశారు — ఇవి క్రీస్తు నెరవేర్చాడు అని పౌలు నమ్మిన విషయములతో పొంతనలేని పరంపరలు.

పరిశుద్ధాత్మ తన విశేషమైన పరిచర్య కార్యము కొరకు పౌలు, బర్నబాలను వేరుపరచమని సిరియాలోని అంతియొకయ సంఘముకు చెప్పినప్పుడు, క్రీస్తు అపొస్తలునిగా పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్ర సుమారు క్రీ.శ. 46లో ఆరంభమౌతుంది. పౌలు మరియు బర్నబా కుప్ర ద్వీపమునకు వెళ్లుటతో తమ ప్రయాణమును ఆరంభించారు. తూర్పు పట్టణమైన సెలూకయకులో ఆరంభించి, పశ్చిమ నగరమైన పాఫుకు ప్రయాణించుచుండగా ఒక సమాజమందిరము నుండి మరొక సమాజమందిరముకు సువార్త ప్రకటించారు. కుప్ర నుండి పౌలు మరియు బర్నబా పెర్గేకు ప్రయాణించారు, అక్కడ నుండి పిసిదియలోనున్న అంతియొకయకు వెళ్లారు. ఆ సమయములో పిసిదియలోనున్న అంతియొకయ రోమా ప్రాంతమైన గలతీయలో ఒక భాగము. అక్కడ సమాజమందిరములో పౌలు సువార్త ప్రకటించాడని వినిన తరువాత, చాలామంది యూదులు అనుకూలంగా స్పందించారు. అయితే ఒక వారములోపే, అవిశ్వాసులైన యూదులు పౌలు బర్నబాలకు వ్యతిరేకంగా పట్టణమును రేపి వారిని వెళ్లగొట్టారు. పిసిదియలోనున్న అంతియొకయ నుండి, పౌలు మరియు బర్నబా గలతీయ ప్రాంతములో మరింత తూర్పువైపుకు ప్రయాణించి, మొదట ఈకొనియలో ఆగారు. అక్కడ సమాజమందిరములో వారు ప్రకటించినప్పుడు, చాలామంచి యూదులు మరియు అన్యులు క్రీస్తును విశ్వసించారు. అయితే అవిశ్వాసులైన యూదులు పౌలును మరియు బర్నబాను చంపజూచిరి గనుక వారు వెంటనే ఆ పట్టణము విడచి వెళ్లిపోవుట వలన సంఘము స్థిరముగా స్థాపించబడలేదు.

పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్రలో తరువాత వారు లుస్త్రలో ఆగారు, అక్కడ పౌలు మరొక సంఘమును స్థాపించగలిగాడు. లుస్త్రలో, పుట్టినది మొదలుకొని కుంటివాడైన ఒక వ్యక్తిని పౌలు స్వస్థపరచాడు. కాని ఆ పట్టణపు ప్రజలు ఈ అద్భుతమును చూచినప్పుడు, పౌలును మనుష్యరూపములో వచ్చిన హెర్మే అనియు మరియు బర్నబాను ద్యుపతి అనియు అపార్థము చేసుకున్నారు. ప్రజలు ఆ సేవకులకు బలులు అర్పించడానికి ప్రయత్నించారు, కాని పౌలు మరియు బర్నబా తాము కూడా మనుష్యులమే అని వివరించారు. ఆ తరువాత, కొందరు అవిశ్వాసులైన యూదులు ఈకొనియ నుండి వచ్చి, భ్రమపడిన లుస్త్ర వాసులను పౌలు మరియు బర్నబాకు వ్యతిరేకంగా



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

పురికొల్పగలిగారు. అయితే దేవుడు వారి ప్రాణాలను కాపాడాడు కాబట్టి వారు మరోసారి ముందుకు సాగారు.

పౌలు మరియు బర్నబా గలతీయలో తూర్పువైపు దెర్బే వరకు ప్రయాణించారు, అక్కడ చాలామంది క్రీస్తును విశ్వసించారు. దెర్బేలో, పౌలు తుదకు పెద్దలను నియమించుట ద్వారా సంఘమును క్రమపరచుటకు సమయం దొరికింది. కాని లుస్త్ర, ఈకొనియ మరియు పిసిదియలోనున్న అంతియొకయలోని క్రైస్తవుల యెడల పౌలు బహుగా చింతించాడు. కాబట్టి, పౌలు మరియు బర్నబా ప్రాణాలకు తెగించి, ఈ పట్టణములను మరలా తిరిగి దర్శించారు. ప్రతి పట్టణములోను, అస్థిరముగా ఉన్న సంఘములను వారు బలపరచారు. పౌలు మరియు బర్నబా అనుభవించిన శ్రమలు, క్రైస్తవులందరు దేవుని రాజ్యమును వ్యాపింపజేయునప్పుడు అనుభవించవలసిన శ్రమలుగా ఉన్నాయని వారు వివరించారు. పిసిదియలోనున్న అంతియొకయ నుండి, సేవకులు పెర్గేకు మరియు అత్తాలియ పట్టణములలో సువార్త ప్రకటించి తీరానికి తిరిగి వెళ్లారు. మరియు అత్తాలియ నుండి, సిరియలోని అంతియొకయకు వారు ప్రయాణించారు.

ఇప్పుడు, గలతీయులకు వ్రాసిన పత్రికలో, గలతీయలో అతడు గడిపిన సమయమును గూర్చి పౌలు సూచించాడు. కాబట్టి, మొదటి మిషనరీ యాత్ర తరువాత కొంతకాలముకు అతడు ఈ పత్రిక వ్రాశాడని మనకు తెలుస్తుంది. అయితే, అపొస్తలుల కార్యములు 15లో నమోదు చేయబడిన యెరూషలేములోని అపొస్తలుల యొక్క సుప్రసిద్ధ సమావేశమును గూర్చి గలతీయులకు వ్రాసిన పత్రికలో ప్రస్తావించబడలేదు అని మనము గమనించవలసియున్నది. యెరూషలేములోని సమావేశం, అన్య క్రైస్తవులు సున్నతి పొందాలా లేదా అనునటువంటి పౌలు గలతీయులకు వ్రాసిన కొన్ని అవే విషయాలను గూర్చి చర్చించింది. పౌలు గలతీ పత్రిక వ్రాయు సమయానికే సమావేశం జరిగియుంటే తన అభిప్రాయములకు మద్దతిచ్చుటకు పౌలు ఈ సమావేశమును ఉపయోగించుకునేవాడే. కాని అతడు అలా చేయలేదు. కాబట్టి, గలతీయ ప్రాంతమును విడచిన ఒక సంవత్సర కాలం లోపు క్రీ.శ. 48లో, కాని యెరూషలేము సమావేశముకు ముందు అతడు గలతీ పత్రికను వ్రాశాడని అనిపిస్తుంది.

> అపొస్తలుల కార్యములు 15లో, పౌలు మరియు బర్నబా పరిచర్య ప్రాంతముల నుండి తిరిగి వచ్చి, అక్కడ ఏమి జరుగుచున్నదో వివరించవలసివచ్చింది అని మనము కనుగొంటాము. వాస్తవానికి, అనేక మంది అన్యులు క్రీస్తును స్వీకరించిన విషయమును బట్టి ప్రజలు సంతోషించారు. అయితే "ఇది చాలా సులువైన మార్గము. ఈ అన్యజనులు క్రైస్తవులవుతున్నారు ... మరియు వారు సున్నతి పొందవలసియున్నది" అని కొందరు తెలిపారు. అయితే పౌలు మరియు అతని బృందం "కుదరదు" అని చెప్పారు, మరియు పౌలు తన మాట మీద నిలబడి, ఇలా వివరించాడు, "అన్యులైన క్రైస్తవుల మీద మనము భారము మోపకూడదు" ... కాబట్టి, యాకోబు మరియు పేతురు నాయకత్వములో యెరూషలేము సభ సమావేశమైయ్యింది, ఆచార నియమములైన సున్నతి లేక

> కాళ్లు కడుగుకొనుట వంటి వాటి ద్వారా అన్యులకు భారమును పెంచకూడదు అని వారు సమ్మతించారుగాని, వారు కనీసం జారత్వము మరియు విగ్రహములకు అర్పించిన ఆహారమును విసర్జించవలసియుండెను.
>
> — ప్రొ. ముమో కిసవు

గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మరియు పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్రను మనము చూశాము గనుక, ఇప్పుడు పౌలుకు ఆందోళన కలిగించిన గలతీయలోని కొన్ని సమస్యలను చూద్దాము. గలతీయ సంఘముల యొక్క పరిస్థితులు ఏమిటి? ఆ సంఘములలో జరిగిన ఏ విషయములు పౌలు వారికి వ్రాయునట్లు పురికొల్పాయి?

## సమస్యలు

గలతీయ సంఘములను ఇబ్బందిపెట్టిన రెండు సమస్యలను మనము అన్వేషించుదము: ఈ సంఘములలో అన్యుల ప్రవేశము, మరియు అబద్ధ బోధకులు లేచుట. అన్యజనులైన క్రైస్తవులు గలతీయ సంఘములలో ప్రవేశించిన విధానమును మొదటిగా చూద్దాము.

### అన్యజనుల ప్రవేశము

పాత నిబంధన ప్రవక్తలు మెస్సీయ దేవుని రాజ్యమును భూమియందంతటా వ్యాపింపజేయు కాలమును గూర్చి మాట్లాడినప్పుడు భవిష్యత్తును గూర్చి మాట్లాడారు. మెస్సీయను ఎదురించిన యూదులు మరియు అన్యులు నాశనమవుతారు అని ప్రవక్తలు స్పష్టము చేశారు. అయితే యూదులు మరియు అన్యులు ఇరువురు మారుమనస్సుపొంది దేవుని కనికరమును పొందుకుంటారు అని కూడా వారు సూచించారు. పౌలుకు ఆశ్చర్యము కలిగించునట్లు, గలతీయలోని యూదులు ఎక్కువమంది అతడు ప్రకటించిన క్రీస్తు రాజ్య సువార్తను తిరస్కరించారు. కాబట్టి, పౌలు అన్యుల మధ్య పరిచర్య మీద దృష్టిపెట్టాడు. పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్రలో, అతడు అనేకమంది అన్యజనులను క్రీస్తులోకి నడిపించాడు. అపొస్తలుల కార్యములు 13:46-47లో నమోదు చేయబడిన పిసిదియలోనున్న అంతియొకయలోని యూదులతో పౌలు మాట్లాడిన మాటలను వినండి:

> దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే; అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్యజీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు, గనుక ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము; "నీవు భూదిగంతములవరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను" అని ప్రభువు మాకాజ్ఞాపించెననిరి (అపొస్తలుల కార్యములు 13:46-47).

ఈ వాక్యభాగము పౌలు పరిచర్యలోని ప్రధానమైన మార్పును బయలుపరుస్తుంది. మెస్సీయ యుగములో మారుమనస్సు ఇశ్రాయేలులో ఆరంభమవుతుంది అని పాత నిబంధన నుండి అతనికి తెలుసు. అయితే సువార్తకు అనేకమంది యూదులు ప్రతికూలముగా స్పందించుట, దేవుడు అతనిని అన్యజనులకు సువార్త ప్రకటించు నిమిత్తము పిలచుచున్నాడని పౌలుకు నిర్ధారణ కలుగజేసింది. మరియు అతడు ఈ పనిని ఎంతో విజయవంతంగా జరిగించాడు. అపొస్తలుల కార్యములు 14:1లో, ఈకొనియలో పౌలు పరిచర్యను గూర్చి లూకా సంక్షిప్తంగా చెప్పిన విధానమును వినండి:

> ఈకొనియలో జరిగినదేమనగా, [పౌలు మరియు బర్నబాలు] కూడి యూదుల సమాజమందిరములో ప్రవేశించి, తేటగా బోధించినందున అనేకులు, యూదులును గ్రీసు దేశస్థులును విశ్వసించిరి (అపొస్తలుల కార్యములు 14:1).

కేవలం యూదులు మాత్రమే విశ్వసించలేదు. “అనేకులు యూదులును గ్రీసు దేశస్థులును” — లేక అన్యులును — యేసును విశ్వసించారు. అదే విధంగా, అపొస్తలుల కార్యములు 14:27లో, పౌలు తన మొదటి మిషనరీ యాత్రను సంగ్రహించిన విధానమును లూకా ఈ విధంగా నివేదించాడు:

> దేవుడు ... అన్యజనులు విశ్వసించుటకు ద్వారము తెరచాడు (అపొస్తలుల కార్యములు 14:27).

ఇప్పుడు, ఆరంభ గలతీయ సంఘములలో అన్యుల యొక్క చేరిక వలన ఎదురైన సమస్యలను పరిగణించాము కాబట్టి, ఈ సంఘములలో అబద్ధ బోధకులు లేచుటను గూర్చి ఇప్పుడు చూద్దాము.

## అబద్ధ బోధకులు

ఆధునిక దృష్టికోణము నుండి, అనేకమంది అన్యులను గలతీయ సంఘములలోనికి ఆహ్వానించుట ద్వారా దేవుని రాజ్యమును భూమియందంతటా యేసు వ్యాపింపజేయుటను చూసి ప్రతి ఒక్కరు ఆనందించారు అని మనము ఆలోచించవచ్చు. అయితే, వాస్తవానికి అన్యజనులు ప్రవేశించుట వలన గలతీయలో తీవ్రమైన సమస్యలు ఎదురైయ్యాయి. మరియు ఈ సమస్యలు యూదా అబద్ధ బోధకులను స్పందించునట్లు ప్రేరేపించాయి.

క్రీస్తు కాలమునకు ముందు మరియు తరువాత కూడా, యూదా మతమును స్వీకరించిన అన్య పురుషులు అందరు బాప్తిస్మము పొందాలని మరియు సున్నతి పొందాలని యూదా మత నాయకులు కోరారు అని తెలుసుకొనుట చాలా ప్రాముఖ్యమైయున్నది. అన్యజనులు యూదా మతమును స్వీకరించినప్పుడు కఠినమైన విశ్రాంతిదినము, జంతువుల రక్తమును నిషేధించుట, మరియు విగ్రహములకు అర్పించిన ఆహారమును తినుటకు నిరాకరించుట వంటి యూదా ఆచారములను పాటిస్తారు అనుటకు సున్నతి ఒక చిహ్నముగా ఉన్నది. కాబట్టి, మొదటి శతాబ్దములోని యూదులైన క్రైస్తవులు అన్య క్రైస్తవులు బాప్తిస్మము పొందాలి మరియు సున్నతి పొందాలని ఆశించుట స్వాభావికమైన

విషయమే. అయితే, పౌలు తన మొదటి మిషనరీ యాత్రలో అన్యులకు కేవలం బాప్తిస్మము మాత్రమే ఇచ్చాడు. అతడు వారికి సున్నతి చేయలేదు.

వాస్తవానికి పౌలు సున్నతికి వ్యతిరేకి కాదు. పురుషులైన ఇశ్రాయేలీయులు అందరు సున్నతిపొందాలని ఆదికాండము 17వ అధ్యాయము కోరుతుంది అని అతనికి తెలుసు, మరియు ఇశ్రాయేలు దేశములో నివసించిన అన్యులైన బానిసలు మరియు పరదేశులు పస్కా పండుగలో పాలుపంచుకొనుటకు ముందు సున్నతి పొందాలని నిర్గమకాండము 12 కోరుతుంది అని కూడా అతనికి తెలుసు. అయితే మారుమనస్సు పొందిన అన్యులందరు సున్నతి పొందాలి అను యూదుల ఆచారము పాత నిబంధన బోధనలను మించి వెళ్లింది అని గ్రహించుట చాలా అవసరమైయున్నది. అంతేగాక, మెస్సీయ అంత్య దినములను తెచ్చి, అన్య దేశముల మధ్య దేవుని రాజ్యమును వ్యాపింపజేసిన తరువాత అన్యులు సున్నతి పొందాలా లేదా అను విషయమును గూర్చి పాత నిబంధనలో స్పష్టమైన బోధన లేదు.

పౌలు యొక్క మొదటి మిషనరీ యాత్ర వరకు, క్రైస్తవ సంఘములో ఎక్కువగా యూదులు ఉండేవారు. ఆదిమ సంఘము యెరూషలేములో ఆరంభమైంది మరియు ఈ యూదులతో సంఘము యొక్క గుర్తింపు బలముగా కొనసాగింది. ఫలితంగా, అన్యజనుల ప్రవేశం వలన అన్ని విధములైన వేదాంతశాస్త్ర మరియు ఆచరణాత్మక సమస్యలు తలెత్తాయి. యూదుల పరంపర మోషే ధర్మశాస్త్రమును అనువర్తించు అనేక విధానములను అన్య విశ్వాసులు కూడా ఆచరించాలా? వారు ఆచరించాలని గలతీయలోని అబద్ధ బోధకులు నమ్మారు. మరియు ఈ కారణముచేత, అన్యులు దేవుని ఎదుట నీతిమంతులుగా తీర్చబడుటకు సున్నతి పొందాలని వారు నొక్కి చెప్పారు. అయితే పౌలు ఈ దృష్టికోణమును తీవ్రముగా వ్యతిరేకించాడు.

అన్యజనులైన క్రైస్తవులు సున్నతి పొందాలని కోరుట క్రైస్తవ విశ్వాసమును తీవ్రముగా అపార్థము చేసుకొనుటను ప్రతిబింబిస్తుందని పౌలు నమ్మిన మూడు మార్గములను మనం చూద్దాము. మొదటిగా, సున్నతిని కోరుట అనగా రక్షణ కొరకు క్రీస్తు మరణము మరియు పునరుత్థానము సరిపోవు అని అర్థము.

**క్రీస్తు యొక్క అపరిపూర్ణత.** నీతిమంతులుగా తీర్చబడుట, లేక దేవుని ఎదుట సరియైన స్థితి, కేవలం క్రీస్తునందు విశ్వాసము ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది అని పౌలు ఉద్ఘాటించాడు. అయితే గలతీయలోని అబద్ధ బోధకులు సున్నతిని దేవుని సంతోషపరచుటకు విశ్వాసులకు అవసరమైన రక్త బలి వలె చూశారని గలతీయ పత్రికలో నుండి మనము కనుగొనవచ్చు. ఈ కారణము చేత, క్రీస్తు రక్షణ కార్యముతో పాటుగా క్రైస్తవులు సున్నతి కూడా పొందాలని వారు బోధించారు. అయితే పౌలు దృష్టికోణం ప్రకారం, ఈ నమ్మకము క్రీస్తు మరణము మరియు పునరుత్థానములో అపరిమితమైన విశ్వాసము పెట్టుట యొక్క విలువను తిరస్కరిస్తుంది.

> క్రీస్తు కార్యము పరిపూర్ణమైనది లేక సరిపోతుంది అని గలతీ పత్రికలో పౌలు చెబుతున్నాడు. ఇదే ముఖ్యమైన విషయము — క్రీస్తు కార్యము చాలును. కాబట్టి, మీరు ఇతర మానవ కార్యములను, అనగా బాప్తిస్మమును లేక

> సున్నతిని లేక ఇతర రకముల విధేయతను జోడించి, దేవుని బిడ్డలుగా ఉండుటకు మరియు మన పరలోకపు తండ్రితో సహవాసము చేయుటకు అది మనము చేయవలసిన పని అయ్యున్నది అని చెప్పినప్పుడు, మీరు సందేశమును కలుషితము చేయుచున్నారు, ఎందుకంటే ప్రాముఖ్యమైన విషయము, నేను చేయు క్రియల ద్వారా నేను రక్షింపబడితినా, లేక క్రీస్తు చేసిన కార్యము ద్వారా నేను రక్షింపబడితినా? అయ్యున్నది. కాబట్టి, పౌలు అర్థవంతముగాను మరియు సరిగానే, మీరు ఈ బిందువును చూడలేకపోతే, దీనిని పూర్తిగా కోల్పోతారు అని సూచించుచున్నాడు.
>
> — రెవ. డెన్ హెండ్లే

ఇందుమమూలముగానే గలతీయులకు 5:2లో పౌలు ఈ మాటలు వ్రాశాడు:

> చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తువలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను (గలతీయులకు 5:2).

**శరీరము మీద ఆధారపడుట.** క్రీస్తు రక్షణ కార్యము యొక్క పూర్ణతను నిరాకరించారని మాత్రమేగాక, విశ్వాసులు తమ రక్షణను సంపూర్ణముగా పొందాలంటే పరిశుద్ధాత్మ కార్యము మీదగాక శరీరము మీద కూడా ఆధారపడాలని బోధిస్తున్నారని గలతీయలోని అబద్ధ బోధకులను పౌలు నిందించాడు. గలతీయులకు 3:3లో పౌలు ఈ సమస్యను స్పష్టంగా ప్రస్తావించాడు, అక్కడ అతడు ఈ ప్రశ్నలను వ్యంగ్యంగా అడిగాడు:

> మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా? (గలతీయులకు 3:3).

ఇక్కడ "శరీరానుసారము" అని అనువదించబడిన గ్రీకు పదము *సార్క్స్* (σάρξ). మానవ శక్తిని సూచించడానికి, మరియు చాలాసార్లు పాపభరితమైన మానవ మార్గములు అను అర్థమునిచ్చు విధముగా పౌలు సాధారణంగా "శరీరము" — లేక *సార్క్స్* — అనే పదమును ఉపయోగించాడు. కాబట్టి, దీనిని "పాపభరితమైన మానవ ప్రయత్నము" అని సరిగానే అనువదించవచ్చు.

> కాబట్టి, పౌలు తరచుగా శరీరము మరియు ఆత్మ మధ్య వ్యత్యాసమును చూపుతాడు. మరియు గ్రీకు పదమైన సార్క్స్ అను మాటకు "శరీరము" అని అర్థమైయున్నది, మరియు కొన్ని సందర్భాలలో దీని అక్షరార్థము మానవ శరీరము అయ్యున్నది. అయితే మరింత సాధారణంగా ఇది మానవుని యొక్క పతనమైన స్వభావమును గూర్చి మాట్లాడుతుంది మరియు దేవుని సేవించక మనలను మనము సేవించుకొను విధానముగా మనలను నియంత్రించు

> భావనలో మనము శరీరానుసారమైనవారిగా ఉన్నాము. మరియు శరీరానుసారముగా ఉండుట అంటే, మన పాపపు ఆశలు మరియు మన పాపపు స్వభావములో పాలుపంచుకొనుట అయ్యున్నది. మరియు మనము ఒక విశ్వాసి అయినప్పుడు, పరిశుద్ధాత్ముడు మనలో నివసిస్తాడు, మరియు మనలను యేసు పోలికలోనికి మార్చుట ఆయన పని అయ్యున్నది.
>
> — రెవ. డా. సైమన్ వైబర్ట్

అపొస్తలుల కార్యములు 2లో లూకా యొక్క నివేదిక స్పష్టము చేయుచున్నట్లు, అంత్య దినములలో పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు — పాత నిబంధన ప్రవక్తలు ప్రవచించినట్లు — పెంతెకొస్తు దినమందు నెరవేర్చబడుట ఆరంభమైయ్యింది. కాబట్టి, పౌలు గలతీయలో మొదట పరిచర్య చేసినప్పుడు, అతడు సువార్త ప్రకటించుటతో పాటుగా ఆత్మశక్తి ద్వారా ఆశ్చర్య కార్యములు కూడా చేశాడు. గలతీయులు తమ క్రైస్తవ జీవితములను ఆత్మ శక్తితో ఆరంభించారు. అయితే సున్నతి వైపు తిరుగుట ద్వారా, వారు దేవుడిచ్చిన ఆత్మ వరమును విడచి, తమ సొంత మానవ సామర్థ్యములపై ఆధారపడుట ఆరంభించారు. విచారకరముగా, మానవ సామర్థ్యము మీద ఈ విధముగా ఆధారపడుట వాస్తవానికి వారిని నిసత్తువకు మరియు వైఫల్యానికి గురిచేసింది.

**సంఘములో విభజనలు.** క్రీస్తు కార్యము యొక్క పూర్ణతను తిరస్కరించుటతో పాటుగా, పరిశుద్ధాత్మకు బదులుగా శరీరము మీద ఆధారపడుట ద్వారా కూడా అబద్ధ బోధకులు సంఘములో విభజనలు సృష్టించి పౌలును తీవ్రంగా ఇబ్బందిపెట్టారు. గలతీ 6:15-16లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు. ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక (గలతీయులకు 6:15-16).

చాలాసార్లు, ఆధునిక క్రైస్తవులు క్రైస్తవ సంఘములోని విభజనలకు ఎంత అలవాటు పడిపోయారంటే, వాటిని మనము నివారించలేము అనునట్లు స్వీకరిస్తాము. అయితే పౌలు అలా ఆలోచన చేయలేదు. గలతీయలోని అబద్ధ బోధకులు సున్నతిపొందినవారు మరియు సున్నతి పొందనివారి మధ్య విభజనలు సృష్టించుచుండిరి, మరియు ఇది అపొస్తలునికి ఏ విధముగా కూడా ఆమోద యోగ్యమైనది కాదు. పౌలు "నూతన సృష్టిని" గూర్చి నొక్కి చెప్పాడు. యెషయా 65:17 మరియు 66:22 వంటి పాత నిబంధన ప్రవచనములు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిని గూర్చి — అనగా మెస్సీయ తీసుకొనివచ్చు సృష్టియావత్తు యొక్క పునరుద్ధరణను గూర్చి — మాట్లాడతాయి. మరియు క్రైస్తవ శుభవార్త, లేక సువార్త, యేసు నిజముగానే నూతన సృష్టిని ఆరంభించాడు అనుటకు ప్రకటనగా ఉన్నది.

ఈ కారణము చేత, ప్రజల మధ్య ఉన్న ఒకే ఒక్క పెద్ద తేడా, ప్రజలు క్రీస్తునందు నూతన సృష్టిలో భాగమైయున్నారా లేదా అనునది మాత్రమే అని పౌలు ఉద్ఘాటించాడు. ఇందువలనే సంఘములో విభజనలు ఉండకూడదు అని పౌలు ప్రకటించాడు. గలతీ 3:28లో అతడు సెలవిచ్చినట్లు, "ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరును ఏకముగా ఉన్నారు." క్రీస్తులో యూదులు మరియు అన్యజనుల మధ్య పురాతన విభజనలు తొలగించబడ్డాయి. కాబట్టి, గలతీయ సంఘములలోని ఈ రెండు గుంపుల మధ్య ఉన్న అనైక్యత పౌలును తీవ్రంగా కలవరపరచింది. నూతన సృష్టికి ముందు ఉన్న విభజనల మీద ఆధారపడియున్న దేవుని ప్రజల మధ్య వివాదములు మరియు గొడవలు క్రీస్తు చేసిన కార్యమునకు మరియు సంఘము సాధించవలసిన ఆదర్శములకు పూర్తిగా భిన్నముగా ఉన్నవి.

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యములోని కొన్ని ముఖ్యమైన అంశాలను ఇప్పటివరకు మనం పరిశీలించాము గనుక, అతని పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములలో ఈ సమస్యలు కనిపించు విధానమును మరింత క్షుణ్ణంగా పరిశీలించడానికి ఇప్పుడు మనం సిద్ధంగా ఉన్నాము. పత్రికలోని ప్రధాన విభాగములను సంగ్రహింపడం ద్వారా గలతీ పత్రికలోని విషయములను క్లుప్తంగా అన్వేషించుదము.

## నిర్మాణము మరియు విషయములు

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక చిన్నది, కాని అది ఎంత దట్టమైనది అంటే, సద్భావన కలిగిన క్రైస్తవులు చాలాసార్లు దానిలోని వివరములలో దారితప్పిపోతారు. కాబట్టి, పత్రికలోని ప్రతి భాగము ప్రతి ఇతర భాగములో అమర్చబడు విధానమును గూర్చి ఒక అవగాహనను కలిగియుండుట మనకు సహాయపడుతుంది. ఆరంభము నుండి ముగింపు వరకు, గలతీయులు అబద్ధ బోధకుల యొక్క సవాళ్లను ఎదుర్కొనుచుండగా క్రీస్తునందు అంత్య దినములను గూర్చిన శుభవార్తకు నమ్మకముగా ఉండునట్లు వారికి సహాయము చేయుటకు పౌలు తన పత్రిక అంతటిని రూపొందించాడు.

గలతీయులకు వ్రాసిన పత్రిక ఆరు ప్రధానమైన భాగములుగా విభాగించబడుతుంది:

- మొదటిగా, 1:1-5లో పీఠిక;
- రెండవదిగా, 1:6-10లో గలతీయలోని సమస్య యొక్క పరిచయం;
- మూడవదిగా, 1:11-2:21లో అనేక చారిత్రిక నివేదికలు;
- నాల్గవదిగా, 3:1-4:31లో విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను సిద్ధాంతమును గూర్చి పలు వేదాంతశాస్త్ర రుజువులు;
- ఐదవదిగా, 5:1-6:10లో కొన్ని ఆచరణాత్మక ఉపదేశములు;
- మరియు చివరిగా, 6:11-18లో చివరి మాటలు.

ముందుగా పత్రిక యొక్క పీఠిక మరియు చివరి మాటలను చూద్దాము.

## పీఠిక & చివరి మాటలు (1:1-5)

1:1-5లో ఉన్న గలతీ పత్రిక యొక్క పీఠిక క్లుప్తంగా మరియు చాలా సరళంగా ఉంది. ఇది, అపొస్తలుడైన పౌలును రచయితగా పరిచయం చేస్తుంది మరియు గలతీయులను గ్రహీతలుగా గుర్తిస్తుంది. 6:11-18లో ఉన్న చివరి మాటలు కూడా క్లుప్తమైనవి, మరియు ముగింపు మాటలతో మరియు గలతీయలోని సంఘములకు పౌలు ఇచ్చు వ్యక్తిగత ఆశీర్వాదములతో పత్రికను ముగిస్తాయి. ఈ పత్రికలో పౌలు యొక్క అత్యంత ప్రాముఖ్యమైన విషయాలను కూడా ఇవి ఉద్ఘాటిస్తాయి.

## సమస్య యొక్క పరిచయం (1:6-10)

1:6-10లో ఉన్న పత్రికలోని రెండవ భాగంలో, గలతీయులు ఎదుర్కొనిన సమస్యకు పరిచయమును మనము చూస్తాము. ఇక్కడ, పౌలు గలతీయలో అబద్ధ బోధకుల యొక్క సమస్యపైన సూటిగా దాడిచేశాడు. అతడు ఆశ్చర్యమును వ్యక్తపరచి, వారిని ఇబ్బందిపెట్టుచున్న అబద్ధ బోధకులను అనుసరించడం ఎంత ప్రమాదకరమో గలతీయులకు హెచ్చరించాడు. పౌలు ఎంతో స్పష్టముగా, ఈ అబద్ధ బోధకులను అనుసరించుట అనగా అబద్ధ సువార్తను అంగీకరించుట అయ్యున్నది అని నొక్కి చెప్పాడు. 1:8లో అబద్ధ బోధకులకు విరోధముగా పౌలు పలికిన కఠినమైన శాపమును వినండి:

> మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక (గలతీ. 1:8).

అబద్ధ బోధకుల యొక్క సిద్ధాంతములను ఆచరించుట చిన్న విషయము కాదు. అది క్రీస్తు యొక్క నిజమైన సువార్తను తిరస్కరించుట అయ్యున్నది. అది స్వయంగా రక్షణను తిరస్కరించుట అయ్యున్నది. గలతీయలోని సమస్యలు చిన్నవి కావు అని పత్రికలోని ఈ భాగము స్పష్టము చేస్తుంది. గలతియ సంఘముల యొక్క నిత్య గమ్యము పణంగా పెట్టబడింది.

> హెబ్రీ పత్రిక క్రొత్త నిబంధన గ్రంథములో అత్యంత ఆశ్చర్యకరమైన గ్రంథములలో ఒకటి అని మీకు తెలుసా. ఇది ఆశ్చర్యకరమైనది అని నేను ఎందుకు అనుచున్నాను అంటే ఇది పౌలు వ్రాసిన మొదటి పత్రిక — ఇది పౌలు యొక్క మొదటి పత్రిక అని నేను నమ్ముతాను — మరియు అతడు ఆరంభించు విధానమును గూర్చి ఆలోచించండి. అతడు ఎలాంటి అభివాదము లేకుండా ఆరంభిస్తాడు మరియు ప్రతి గ్రీకు పత్రికలో “హలో, ఎలా ఉన్నారు?” అన్నట్లు ఒక అభివాదము ఉండాలి. అతడు దానిని విడిచిపెట్టి, నేరుగా ఎదురుదాడికి దిగాడు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

> "గలతీయులైన మీరు మరొక సువార్త వైపుకు తిరుగుట నాకు ఆశ్చర్యము కలిగిస్తుంది — అది అసలు సువార్త కానేకాదు." తరువాత పౌలు ఇలా కొనసాగించాడు, "మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల — అది గబ్రియేలు దూత అయినా సరే — "అనతేమ ఎస్టో" అట్టి వ్యక్తి యొక్క అనతేమ, బహిష్కరణ జరుగును గాక. పౌలు తన మొట్టమొదటి పత్రికలో ఏమి చెబుతున్నాడు అంటే, సత్యము చాలా ప్రాముఖ్యమైయున్నది. పౌలు గలతీయులకు వ్రాయుటకు కారణం ఏమనగా, తన పరిచర్యను కొనసాగించుచున్న సద్భావన గల క్రైస్తవులు ఇలా చెబుతున్నారు, "సరే, మీరు నిజముగా సరియైన మార్గములో ఉండాలి అంటే, మీరు లోపల ఉండాలి అంటే, అన్యులైన మీరు, సున్నతి పొందవలసియున్నది, మరియు ఆ పనిలో మేము మీకు సహాయము చేస్తాము." అక్కడ పౌలు అంటాడు, "ఆగండి! అది అబద్ధ బోధ." పౌలు ఎక్కువ చేయుటలేదా అని మీరు అనవచ్చు! ఏమాత్రము లేదు, ఎందుకంటే సున్నతి అను ఆచారము ద్వారా సంపూర్ణ సువార్తను తెచ్చుచున్నాము అని చెబుతూ అసలు సువార్తకు ఆటంకము కలిగించుటను పౌలు చూశాడు.
>
> — నికోలస్ పెర్రిన్, పిహెచ్.డి.

## చారిత్రిక కథనములు (1:11-2:21)

1:11-2:21లో ఉన్న గలతీ పత్రిక యొక్క మూడవ భాగము మరింత వివరముగా ఉంటుంది. అపొస్తలునిగా పౌలు తన అధికారమును రుజువు పరచుకొనిన అనేక చారిత్రిక కథనములను ఇది కలిగియున్నది. పత్రిక యొక్క ఈ భాగములో, గలతీయలో ఉన్న అబద్ధ బోధకులను అతడు కఠినముగాను, విషయములకు అనుగుణంగాను ఖండించుట అపొస్తలునిగా దేవుడు తనకిచ్చిన అధికారము మీద ఆధారపడియున్నదని పౌలు చూపాడు.

ఈ అధ్యాయములలో మూడు చారిత్రిక కథనములు వెలుగులోనికి వస్తాయి: 1:11-17లో పౌలు యొక్క పిలుపు మరియు తర్ఫీదు; 2:1-10లో పౌలు యెరూషలేములో పౌలు సంఘ నాయకులను కలుసుకొనుట; 2:11-21లో సిరియాలోని అంతియొకయలో పౌలు పేతురుతో వివాదించుట. గలతీయులను ఒప్పించుటకు పౌలు చేసిన ప్రయత్నములకు ఈ సన్నివేశములు ఎంతో కీలకమైనవి కాబట్టి, మనము పౌలు యొక్క పిలుపు మరియు తర్ఫీదుతో ఆరంభించి వాటిని ఒక్కొకటిగా చూడవలసియున్నది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

## పిలుపు మరియు తర్ఫీదు (1:11-17)

పౌలు యొక్క పిలుపు మరియు తర్ఫీదును గూర్చిన కథనము, అన్య క్రైస్తవులు సున్నతిపొందాలని కోరినవారిని ఖండించుటకు పౌలు కలిగియున్న అధికారమును వివరిస్తుంది. పౌలు మారుమనస్సు పొందుటకు ముందు, ఇశ్రాయేలులోని పరంపరలను ప్రేమించి సంఘమును హింసించిన విధానమును వర్ణించుటతో ఇది ఆరంభమవుతుంది. గలతీయులకు 1:13-14లో అతని మాటలను వినండి:

> నా పితరుల పారంపర్యాచారమందు విశేషాసక్తి గలవాడనై, నా స్వజాతీయులలో నా సమానవయస్కులైన అనేకులకంటె యూదుల మతములో అధిక్యతనొందితినని నా నడవడినిగూర్చి మీరు వింటిరి (గలతీయులకు 1:13-14).

క్రీస్తు అనుచరుడగుటకు ముందు పౌలు ఇశ్రాయేలు యొక్క పరంపరలకు లోతుగా కట్టుబడియుండినాడు అని అతనిని గూర్చి తెలిసిన ఏ ఒక్కరు కూడా తిరస్కరించలేరు. వాస్తవానికి, క్రైస్తవునిగా కూడా, సువార్త ప్రకటించు నిమిత్తము అతడు వీటిలో అనేక పరంపరలకు తనను తాను సమర్పించుకున్నాడు. అయితే యూదుల పరంపరల పట్ల ఈ ఆరంభ ఆసక్తి మరియు కొనసాగుచున్న గౌరవము ఉన్న తరువాత కూడా, గలతీయకు ప్రయాణించినప్పుడు పౌలు అన్య క్రైస్తవులు సున్నతిపొందాలని ఆశించలేదు. తన దినములలో ఇశ్రాయేలు పరంపరలకు ఎంతో కట్టుబడియుండిన అతడు దీనిని ఎలా సమర్థించాడు?

> పౌలు మొదట యూదుడు, మరియు అతడు నజరేయుడైన యేసే వాగ్దానము చేయబడిన మెస్సీయ అని కనుగొనిన యూదుడు అయ్యున్నాడు అను విషయమును మనము జ్ఞాపకముంచుకోవాలని నా ఆలోచన. పౌలు పెద్దల పరంపరలలో ఎదిగాడు, తన చిన్ననాటి నుండి లేఖనమును వినుచు పెరిగాడు, మరియు అతడు ఒక పరిసయ్యునిగా తర్ఫీదు పొందాడు కాబట్టి, ఆ లేఖనములను గూర్చి అతనికి లోతైన జ్ఞానము ఉండినది. కాబట్టి, బహుశా పౌలు అనేక పుస్తకములను బట్టీపట్టియుండవచ్చు. కాబట్టి, మనము నేడు పాత నిబంధన లేఖనములు అని పిలుచు ధర్మశాస్త్రమునంతటిని — అనగా ఇశ్రాయేలు పరంపర, చరిత్ర; ఉదాహరణకు రోమా. 9లో మనము చూచు విషయములు వంటివాటిని — పౌలు కలిగియున్నాడు... ఇప్పుడు క్రీస్తు యొద్దకు వచ్చిన తరువాత కొన్ని ప్రతికూల విషయములను విడిచిపెట్టాలని అతడు గ్రహించాడు. కాబట్టి, స్వనీతిని గూర్చి ఆలోచించు ధోరణి, పౌలు కాలములో వలె యూదుల జాతి ఉన్నతమైన జాతి అని భావించుట వంటివాటిని కూడా ఒక పరిసయ్యునిగా అతడు కలిగియుండినాడు. మరియు దమస్కు మార్గములో ఏమి జరిగింది అంటే,



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

> సజీవుడైన క్రీస్తు అతనికి ప్రత్యక్షమయ్యాడు, మరియు వెంటనే ఆయనే వాగ్దానము చేయబడిన మెస్సీయ అని పౌలు గ్రహించాడు. కాబట్టి, పౌలు ప్రసంగించుట ఆరంభించినప్పుడు, అతడు పాత నిబంధన వాగ్దానములను నెరవేర్చినది నజరేయుడైన యేసే అని ప్రకటించాడు, మరియు యూదా మతము అంత చెడ్డదికాదుగాని, అది క్రీస్తులో నెరవేర్చబడినది అని అతడు ప్రకటించాడు.
>
> — డా. డొనాల్డ్ విట్నె

గలతీయులకు 1:15-18లోని పౌలు మాటలను వినండి:

> దేవుడు నేను అన్యజనులలో తన కుమారుని ప్రకటింపవలెనని ఆయనను నాయందు బయలుపరప ననుగ్రహించినప్పుడు మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు .... [నేను] వెంటనే అరేబియా దేశములోనికి వెళ్లితిని; పిమ్మట దమస్కు పట్టణమునకు తిరిగి వచ్చితిని. అటుపైని మూడు సంవత్సరములైన తరువాత .... యెరూషలేమునకు వచ్చి[తిని] (గలతీ. 1:15-18).

పౌలు సూటిగా యేసు నుండి సువార్తను మరియు క్రైస్తవ సిద్ధాంతములను నేర్చుకొనుచు మూడు సంవత్సరములు అరేబియా ప్రాంతములో గడిపాడు. అన్యులు సున్నతిని అతడు నిరాకరించుట తన స్వాభావిక తర్కము లేక వ్యక్తిగత ఇష్టములో నుండి పుట్టలేదు. స్వయంగా ప్రభువైన యేసే, పౌలుకు ఈ క్రొత్త అభిప్రాయములను నేర్పించాడు. ఈ కారణము చేత, ఈ విషయములో పౌలుకు అసమ్మతి తెలుపుట స్వయంగా క్రీస్తుకు అసమ్మతి తెలుపుట అయ్యున్నది.

## నాయకులతో కలుసుకొనుట (2:1-10)

2:1-10లో ఉన్న గలతీయ పత్రికలోని ఈ భాగము యొక్క రెండవ చారిత్రిక కథనము, యెరూషలేములో ఉన్న సంఘ నాయకులతో పౌలు కలుసుకొనుటను గూర్చి నివేదిస్తుంది. పేతురుతో వ్యక్తిగతముగా కలుసుకొనిన పద్నాలుగు సంవత్సరముల తరువాత, పౌలు యెరూషలేములో ఉన్న సంఘ నాయకులతో కలుసుకొన్నాడు, మరియు వారు అన్యులకు సువార్త ప్రకటించుటకు అతడు ఉపయోగించుచున్న పద్ధతిని నిర్ధారించారు. గలతీయులకు 2:1-9లోని పౌలు మాటలను వినండి:

> అటుపిమ్మట ... యెరూషలేమునకు తిరిగి వెళ్లితిని. దేవదర్శన ప్రకారమే వెళ్లితిని.... నేను అన్యజనులలో ప్రకటించు చున్న సువార్తను వారికిని ప్రత్యేకముగా ఎన్నికైనవారికిని విశదపరచితిని .... సువార్త .... సున్నతి పొందనివారికి బోధించుటకై నా కప్ప గింపబడెనని వారు చూచినప్పుడు, .... యాకోబు [పేతురు] యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను

> కనుగొని, .... తమతో పాలివారమనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి (గలతీ. 2:1-9).

అన్యుల మధ్య అతడు చేయుచుండిన పరిచర్య యెరూషలేములో ఉన్న సంఘ నాయకుల యొక్క అధికారిక బోధనకు వ్యతిరేకముగా లేదని వారు చూచు విధముగా పౌలు ఈ వృత్తాంతమును గలతీయులకు అనుసంధానం చేశాడు. అన్యజనుల మధ్య సువార్త ప్రకటించు విశేషమైన బాధ్యతను దేవుడు పౌలుకు అనుగ్రహించాడు అని ఇతర అపొస్తలులు సమ్మతించారు. కాబట్టి, అన్యుల సున్నతికి సంబంధించిన ప్రశ్నకు అతడు స్పందించిన విధముగా స్పందించుటకు పౌలుకు పూర్తి హక్కు ఉన్నది.

> పౌలు తాను పొందుకొనిన పిలుపు, ఆజ్ఞ, అపొస్తలత్వము మరియు సువార్తను యూదుల నుండిగాక లేక యూదుల నాయకుల నుండిగాక నేరుగా దేవుని యొద్ద నుండి పొందుకున్నాడు అని పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో ఉద్ఘాటించాడు. తాను గలతీయులకు వ్రాసిన పత్రికలో, సంఘ నాయకులైన పేతురు మరియు యోహాను వంటివారి నుండి అతడు పొందుకొనిన ఆశీర్వాదమును గూర్చి అతడు మాట్లాడాడు, మరియు అతడు పొందుకొనిన సువార్తను వా నిర్ధారించారు. ఫలితంగా, అతడు తన పరిచర్యను అన్యజనుల సంఘము నుండి ఆరంభించాడు, మరియు సువార్త కొందరు ప్రజలకు కట్టుబడిలేదు, లేక యెరూషలేములోని సంఘము వలె యూదుల సంఘమునకు కట్టుబడిలేదుగాని, బైబిలులోని విషయములకు కట్టుబడియున్నది అనే గొప్ప సందేశమును పంపాడు.
>
> — డా. అతెఫ్ గెండి, అనువాదము

## పేతురుతో వివాదము (2:11-21)

2:11-21లో ఉన్న పౌలు యొక్క మూడవ చారిత్రిక కథనము సిరియాలోని అంతియోకయ సంఘములో పేతురుతో జరిగిన వివాదమును వర్ణిస్తుంది. ఈ కథనములో, మునుపటి దినములలో, పేతురు సున్నతిపొందని విశ్వాసులతో స్వతంత్రముగా కలుసుకొనుచు సువార్తకు కట్టుబడియుండెను అని మనము నేర్చుకుంటాము. అయితే, కొంత కాలము తరువాత, యెరూషలేము నుండి వచ్చిన కొందరు సాంప్రదాయిక యూదా విశ్వాసుల మధ్య తన గౌరవమును గూర్చి భయపడ్డాడు. కాబట్టి, అతడు తనను తాను సున్నతిపొందని విశ్వాసుల నుండి దూరము చేసుకున్నాడు. సున్నతిలేని అన్య విశ్వాసులు యూదా విశ్వాసుల కంటే తక్కువవారు అను అబద్ధ నమ్మకమును పేతురు యొక్క క్రియలు నిర్ధారించాయి. మరియు పౌలు దీనిని గూర్చి తెలుసుకొనినప్పుడు, అతడు పేతురును నిలదీసి, అతడు మరియు పేతురు ఇరువురు నమ్మిన సువార్తను అతనికి జ్ఞాపకము చేశాడు. గలతీయులకు 2:15-16లో పౌలు పేతురుతో చెప్పిన మాటలను వినండి. అక్కడ పౌలు ఇలా పలికాడు:



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

> మనము జన్మమువలన యూదులమే గాని అన్యజనులలోచేరిన పాపులము కాము. మనుష్యుడు యేసు క్రీస్తునందలి విశ్వాసమువలననేగాని ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్రసంబంధమైన క్రియలమూలమున గాక క్రీస్తునందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసు క్రీస్తునందు విశ్వాసముంచియున్నాము; ధర్మశాస్త్రసంబంధ క్రియలమూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా (గలతీ 2:15-16).

ప్రజలు దేవుని సృష్టిలో ఏ విధముగా నీతిమంతులుగా తీర్చబడతారు అను విషయమును గూర్చి తన యొక్క అధికారిక సవరణకు పేతురు కూడా సమర్పించుకున్నాడు అని రుజువు చేయుటకు పౌలు పేతురుతో తన వివాదమును గూర్చి వ్రాశాడు. సాంప్రదాయిక యూదుల బోధలను ఆచరించుట కాదుగాని, క్రీస్తునందు విశ్వాసము ద్వారా ఇది సాధ్యమవుతుంది. పౌలు యొక్క అధికారము సత్యము నుండి దారిమళ్లిన తన కంటే ముందువాడైన అపొస్తలుడైన పేతురును సరిచేయుటకు సరిపోతే, గలతీయలోని అబద్ధ బోధకులను సరిచేయుటకు కూడా నిశ్చయముగా అతనికి అధికారము ఉన్నది.

పౌలు యొక్క పిలుపు మరియు తర్ఫీదు, యెరూషలేములోని నాయకులతో అతని సమావేశము, మరియు పేతురుతో అతని వివాదము అను ఈ మూడు కథనములలో ఒకే విషయము సామాన్యముగా కనబడుతుంది: గలతీయలో ఉన్న అబద్ధ బోధకులను వ్యతిరేకించుటకు మరియు నిజమైన క్రీస్తు సువార్తను సమర్థించుటకు పౌలు కలిగియుండిన అధికారమును ఇవి బలముగా సమర్థిస్తాయి.

తన అధికారమును రుజువు చేసుకొనుటకు చారిత్రిక కథనములను ఇచ్చిన తరువాత, 3:1-4:31లో ఉన్న తన పత్రికలోని నాల్గవ భాగము మీద దృష్టిపెడతాడు. దేవుని ఎదుట నీతి కలిగియుండుట లేక సరియైన స్థితిలో ఉండుట సున్నతి లేక ఏ ఇతర మానవ కార్యములు వలన గాక కేవలం విశ్వాసము ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అని కనుపరచుటకు అతడు ఇక్కడ మరింత సూటైన వేదాంతశాస్త్ర ఆధారములను అందించాడు.

## వేదాంతశాస్త్ర ఆధారములు (3:1-4:31)

పౌలు ఇచ్చిన వేదాంతశాస్త్ర ఆధారములను తెలియపరచు విషయములు నాలుగు భాగములుగా విభాగించబడతాయి, మరియు గలతీయుల అనుభవములు మరియు అబ్రాహాము జీవితమును గూర్చి బైబిలు ఇచ్చు నివేదికను పోల్చి చూపుతాయి. మొదటిగా, పౌలు గలతీయుల యొక్క ఆదిమ క్రైస్తవ అనుభవమును జ్ఞాపకము చేస్తాడు. రెండవదిగా, అబ్రాహాము యొక్క రక్షింపబడు విశ్వాసమును గూర్చిన పాత నిబంధన కథనము వైపుకు తిరిగుతాడు. మూడవదిగా, పౌలు గలతీయ విశ్వాసుల

యొక్క ప్రస్తుత అనుభవమును గూర్చి మాట్లాడతాడు. మరియు నాల్గవదిగా, అబ్రాహాము భార్యలు మరియు బిడ్డల వృత్తాంతమును గూర్చి మాట్లాడతాడు. మొదటిగా, 3:1-5లో గలతీయుల యొక్క ఆరంభ క్రైస్తవ విశ్వాస అనుభవము మీద పౌలు పెట్టిన దృష్టిని మనము చూద్దాము.

### ఆరంభ అనుభవము (3:1-5)

3:2-5లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> ఇది మాత్రమే మీవలన తెలిసికొనగోరుచున్నాను: ధర్మశాస్త్రసంబంధ క్రియలవలన ఆత్మను పొందితిరా లేక విశ్వాస ముతో వినుటవలన పొందితిరా? … మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీ రానుసారముగా పరిపూర్ణులగుదురా? … ఆత్మను మీకు అనుగ్రహించి, మీలో అద్భుతములు చేయించువాడు ధర్మశాస్త్రసంబంధ క్రియలవలననా లేక విశ్వాసముతో వినుటవలననా చేయించుచున్నాడు? (గలతీయులకు 3:2-5).

పలు అలంకారిక ప్రశ్నలు అడుగుతూ, తన మొదటి మిషనరీ యాత్రలో జరిగిన విషయములను గూర్చి పౌలు మాట్లాడుచున్నాడు. పౌలు మొదటిసారి వారిని దర్శించినప్పుడు గలతీయులు పరిశుద్ధాత్మ నుండి అమోఘమైన ఆశీర్వాదములను పొందుకున్నారు అని అపొస్తలుల కార్యములు 13, 14 మనకు చెబుతున్నాయి. వారు ఇశ్రాయేలు యొక్క ఆచారములను అనుసరించుచున్నారు కాబట్టి ఈ ఆత్మ ఆశీర్వాదములు వారికి లభించలేదు అని గలతీయులకు మరియు పౌలుకు ఇరువురికీ తెలుసు. ఆత్మ వారి యొద్దకు వచ్చినప్పుడు వారు సున్నతి పొందలేదు. వారు క్రీస్తునందు విశ్వాసముంచారు కాబట్టి దేవుడు వారికి ఈ బహుమానములను ఉచితముగా అనుగ్రహించాడు. ఈ అనుభవములో నుండి, ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట వలన దేవుని ఆశీర్వాదములను తరువాత పొందుకోవచ్చు అని గలతీయులు ఆలోచించియుండవలసినది కాదు.

### అబ్రాహాము విశ్వాసము (3:6-4:11)

గలతీయుల యొక్క ఆరంభ క్రైస్తవ అనుభవమును గూర్చి కొన్ని వేదాంతశాస్త్ర రుజువులను అందించిన తరువాత, పౌలు 3:6–4:11లో అబ్రాహాము యొక్క రక్షింపబడు విశ్వాసము యొక్క ఉదాహరణ వైపుకు తిరిగాడు. ఈ వచనములలో, అబ్రాహామును దేవుడు అతని విశ్వాసము వలన దీవించాడుగాని, దేవుని ధర్మశాస్త్రమునకు అబ్రాహాము విధేయత చూపుట వలన కాదు అని పౌలు వాదించాడు. శారీరిక మానవ ప్రయత్నముల ద్వారా అబ్రాహాము రక్షణ ఆశీర్వాదములను సంపాదించుకొనలేదు.

**అబ్రాహాము యొక్క నీతి.** ఈ భాగములో పౌలు యొక్క వాదన సంక్లిష్టముగా ఉన్నది, కాని మనము దానిని ఐదు భాగములుగా సగ్రహించవచ్చు. మొదటిగా, దేవుని దృష్టిలో అబ్రాహాము యొక్క

నీతి దేవుని వాగ్దానముల మీద విశ్వాసము ద్వారా కలిగినది అని పౌలు చూపాడు. గలతీయులకు 3:6-7లో పౌలు ఆదికాండము 15:6ను ఈ విధముగా ఉపయోగించాడు:

> అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా యెంచ బడెను. కాబట్టి విశ్వాససంబంధులే అబ్రాహాము కుమారులని మీరు తెలిసికొనుడి (గలతీ 3:6-7).

ఆది. 15:6 యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుటకు, ఈ వచనమునకు ముందు ఉన్న విషయములను మనము మనస్సులో పెట్టుకోవాలి. ఇంతకు ముందు, దేవుడు అబ్రాహామునకు గొప్ప రాజ్యమును వాగ్దానము చేశాడు, కాని అతని భార్యయైన శారా గొడ్రాలుగా ఉండుట వలన అబ్రాహాము దేవుని వాగ్దానమును సందేహించాడు. ప్రతిస్పందనగా, దేవుడు తన వాగ్దానమును నిర్ధారించాడు. తాను రాత్రి ఆకాశమును నక్షత్రములతో నింపిన విధానమును అబ్రాహాముకు చూపి, అబ్రాహాము వారసులు ఆకాశ నక్షత్రముల వలె లెక్కకు మించినవారైయుంటారు అని ఆయన వాగ్దానము చేశాడు. అబ్రాహాము ఒప్పింపబడి, దేవుని వాగ్దానమును నమ్మాడు. మరియు దేవుడు అతనిని నీతిమంతునిగా ఎంచాడు.

ఇప్పుడు, అబ్రాహాము పాపి వలె మిగిలియుండినాడుగాని, అబ్రాహాము తన సృష్టిలో నీతిమంతుడైయున్నాడు అని పరలోక స్థానములలో దేవుడు ప్రకటించాడు. అబ్రాహాము సున్నతి పొందక మునుపే ఇది జరిగింది. ఈ కారణము చేత, అబ్రాహాము విషయములో వాస్తవమైనది, అబ్రాహాము పిల్లలందరి విషయములో కూడా వాస్తవమైయున్నదని పౌలు నిర్ధారించాడు. మరియు అబ్రాహాము యొక్క ఉదాహరణను అనుసరించువారు అతని నిజమైన పిల్లలు మరియు దేవుడు వాగ్దానము చేసిన గొప్ప రాజ్యమునకు వారసులు అయ్యున్నారు.

**వాగ్దానము చేయబడిన అన్యుల రక్షణ.** రెండవదిగా, రక్షణ ఆశీర్వాదము అతని ద్వారా అన్యులకు కూడా వ్యాపిస్తుంది అని దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసిన విధానమును పౌలు తెలియజేశాడు. గలతీ. 3:8-9లో పౌలు ఆదికాండము 12:3ను ఈ విధముగా సంబోధించాడు:

> దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని లేఖనము ముందుగా చూచి— నీయందు అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రాహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను. కాబట్టి విశ్వాససంబంధులే విశ్వాసముగల అబ్రాహాముతోకూడ ఆశీర్వదింపబడుదురు (గలతీ. 3:8-9).

సువార్త లేక క్రీస్తును గూర్చిన శుభవార్త అబ్రాహాము విశ్వాసమును పంచుకొనిన అన్యులను కూడా నీతిమంతులుగా తీర్చుతుంది అని ఆది. 12:3 ఎదురుచూసింది. లోకములో అన్యులందరి మధ్య దేవుని ఆశీర్వాదములను వ్యాపింపజేయుటకు దేవుడు అబ్రాహామును పిలిచాడు. మరియు క్రీస్తు సువార్త అన్యుల మధ్య వ్యాప్తి చెందుట ఈ పిలుపును నెరవేర్చింది అని పౌలు నిర్ధారించాడు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

> ఆదికాండము 12లో, దేవుడు అబ్రాహాముకు వాగ్దానము చేయుచున్నాడు, కేవలం — ఆ సమయమందు సంతానము లేనివాడైయున్న — అబ్రాహాము కుమారుని పొందుకొనుట మాత్రమే కాదుగాని, అబ్రాహాము ద్వారా దేశములు దీవించబడతాయి. మరియు పాత నిబంధనలో ఈ కార్యము కొనసాగుటను మనము చూస్తాము. ఇశ్రాయేలు దేవుని కొరకు ప్రత్యేకించబడిన ప్రజలుగా పిలువబడిరి, మరియు వారు జనముల మధ్య దేవునికి మరియు ఆయన రాజ్యమునకు ప్రాతినిధ్యము వహించవలసిన ప్రజలైయుండిరి. వారు "రాజులైన యాజక సమూహాము" అని పిలువబడిరి ... అవును, రాజులైన యాజక సమూహాముగా ఉండుటకు, దేవుని ఆశీర్వాదములు ఇశ్రాయేలు ద్వారా జనములలోనికి ప్రవహించు మాధ్యమాలుగా ఉండుటకు మనము విఫలమైయ్యే విధముగానే, ఇశ్రాయేలు అనేక విధాలుగా విఫలమైయ్యింది అని మనకు తెలుసు. అయితే యేసు అబ్రాహాము యొక్క ఉన్నతమైన సంతతి అయ్యున్నాడు, మరియు ఇప్పుడు, క్రీస్తునందు, క్రొత్త నిబంధన సంఘము అబ్రాహాము సంతానమైన యేసు ద్వారా ఆశీర్వాదమును పొందుకొనుట మాత్రమే కాదుగాని, జనముల మధ్య ఆశీర్వాద కారణముగా కూడా ఉన్నది.
>
> — డా. డెన్నిస్ ఇ. జాన్సన్

**క్రీస్తు తన మీద వేసుకొనిన శాపము.** మూడవదిగా, రక్షణ సత్క్రియల ద్వారా గాక క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా కలుగుతుంది, ఎందుకంటే పాపముపై దేవుని శాపమును క్రీస్తు సంపూర్ణముగా తీసుకున్నాడు అని పౌలు వివరించాడు.

సున్నతి సమయములో రక్తము కారునట్లు చర్మమును కోయుట నీతిని సంపాదించుటకు ఒక మార్గము కాదని గలతీయులు అర్థము చేసుకోవాలని పౌలు కోరాడు. ఆదికాండము 17లో అబ్రాహాముతో దేవుడు చేసిన నిబంధనకు చిహ్నముగా, సున్నతి ఒక పవిత్రమైన ఒడంబడిక అయ్యున్నది, మరియు దాని అర్థము "నేను నిబంధన నమ్మకత్వమును పాటించని యెడల సజీవుల దేశము నుండి నేను తుంచివేయబడుదునుగాక." పాపమునకు అంతిమ ప్రాయశ్చిత్తముగా క్రీస్తు వచ్చాడు. దేవునికి మనము చూపు విధేయత వలన కలుగవలసిన శాపమును ఆయన తన మీద వేసుకున్నాడు. గలతీయులకు 3:13లో పౌలు ఈ విధంగా మాట్లాడతాడు:

> క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను (గలతీ. 3:13).

ఇక్కడ పౌలు చేసిన వ్యాఖ్య, మ్రాను మీద వ్రేలాడువాడు దేవుడు శపించినవాడు అని ప్రకటించు ద్వితీ. 21:23 మీద ఆధారపడియున్నది. సిలువ మీద వ్రేలాడుట ద్వారా — అనగా యూదుల ఆలోచన

ప్రకారం అత్యంత అవమానకరమైన మరియు శాపగ్రస్తమైన మరణమును అనుభవించుట ద్వారా — క్రీస్తు పాపమును భయంకరమైన శాపమును తన మీద వేసుకున్నాడు. వారి నిమిత్తము ఆయన తన మీదికి శాపమును తీసుకున్నాడు కాబట్టి, క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా గలతీయుల ఆశీర్వాదములన్నీ వారివవుతాయి అని గలతీయులు అర్థము చేసుకొనవలసియుండెను.

> క్రీస్తు చేసిన కార్యము యొక్క సంపూర్ణత అను ఆలోచన పౌలు వేదాంతశాస్త్రమునకు కేంద్రమైయున్నది, మరియు పతనమైన మానవులుగా మనలో ఎంత ఉన్నది మన రక్షణ, మన విమోచన మనము చేయు ఏ కార్యముతో నిమిత్తము లేకుండా మన కొరకు సంపాదించబడినది అను ఆలోచనకు విరోధముగా పోరాడుటకు ప్రయత్నిస్తుంది. అయిత గలతీ పత్రికలో పౌలు ఈ ఆలోచనను నొక్కి చెబుతాడు, మరియు క్రీస్తు ఈ సమస్తమును చేసియున్నాడు అని, అంతిమ వెలను చెల్లించాడు అని అర్థము చేసుకోవాలని మన మనస్సాక్షులను బలవంతపెడుతున్నాడు. పాత నిబంధన శాపమును గూర్చి మాట్లాడుతుంది. మరియు క్రీస్తు ఆ శాపమును మోయుట ద్వారా, మనము ఇప్పుడు దాని నుండి స్వతంత్రులమైయున్నాము, కాబట్టి, స్వాతంత్ర్యమును గూర్చి పౌలు గలతీ పత్రికలో స్పష్టముగా మాట్లాడతాడు, మరియు ఆ స్వాతంత్ర్యమును మనము మన ప్రయత్నముల ద్వారా సాధించలేదు, మానవ ఆచారములను మరియు మతపరమైన లోకము మనకు ఇచ్చు విషయములను అనుసరించుట ద్వారా మనము దానిని సాధించలేదు. అయితే మనము దానిని సంపాదించితిమి, లేక స్వయంగా వెలను చెల్లించిన, స్వయంగా శాపమును భరించిన ప్రభువైన యేసు క్రీస్తు ఆ వరమును మనకు అనుగ్రహించాడు, కాబట్టి, దేవుని పిల్లల యొక్క స్వాతంత్ర్యములో జీవించుటకు మనకు స్వాతంత్ర్యమును అనుగ్రహించాడు.
>
> — రెవ. డెన్ హెంద్లే

**మోషే ధర్మశాస్త్రము.** నాల్గవదిగా, ధర్మశాస్త్రము అబ్రాహాము యొక్క విశ్వాస ఉదాహరణను తారుమారు చేయలేదు అని స్పష్టము చేయుట ద్వారా మోషే ధర్మశాస్త్రమును ఇచ్చుట వెనుక దేవుని ఉద్దేశ్యమును పౌలు వివరించాడు. దేవుని ఎదుట నీతి దేవుని ధర్మశాస్త్రమును ఆచరించుట వలన కలుగుతుంది అని గలతీయలోని అబద్ధ బోధకులు బోధించారు. అయితే ఇంతకు ముందు మనము చూసినట్లు, నీతి, లేక నీతిమంతులుగా తీర్చబడుట కేవలం విశ్వాసము ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అని పౌలు ఉద్ఘాటించాడు. అలాంటప్పుడు దేవుడు మోషే ద్వారా ధర్మశాస్త్రమును ఎందుకు ఇచ్చాడు? గలతీయులకు 3:17-19లో తెలుపుచున్నట్లు:

> నాలుగువందల ముప్పది సంవత్సరములైన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు... ఆలాగైతే ధర్మశాస్త్ర మెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతి క్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను (గలతీ. 3:17-19).

మోషే ద్వారా ఇశ్రాయేలుతో దేవుని నిబంధన అబ్రాహాముతో ఆయన నిబంధన చేసిన తరువాత సుమారుగా నాలుగు వందల ముప్పై సంవత్సరాలకు పరిచయం చేయబడింది. అయితే అబ్రాహాము దినములలో స్థాపించబడిన విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు మార్గమును మోషే ధర్మశాస్త్రము కొట్టివేయలేదు అని పౌలు ఉద్ఘాటించాడు. బదులుగా, పౌలు ఇక్కడ తెలుపుతున్నట్లు, ఇశ్రాయేలు యొక్క తప్పిదములతో వ్యవహరించుటకు మరియు వారిని అబ్రాహాము యొక్క గొప్ప సంతానము అయిన — లేక "సంతతి" అయిన — క్రీస్తు వచ్చు దినము కొరకు సిద్ధపరచుటకు మోషే ధర్మశాస్త్రము ఇవ్వబడినది. ఈ వాక్యభాగములో పౌలు ఎంతో చెప్పాడు కాబట్టి దానిని ఈ పాఠములో తరువాత మరింత స్పష్టముగా చూద్దాము. కాని ఇప్పుడు, మోషే "ధర్మశాస్త్రము, [దేవుని] వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన [అబ్రాహాము] నిబంధనను కొట్టివేయదు" అని పౌలు ధైర్యముగా ఉద్ఘాటించిన విషయమును గమనించుట చాలా అవసరము. బైబిలు చరిత్రలో మోషే ధర్మశాస్త్రమును గూర్చి ఏమి చెప్పబడినప్పటికీ, దేవుని ధర్మశాస్త్రము మిగిలిన లేఖనమంతటితో పొంతన కలిగియున్నది అని పౌలు నమ్మాడు. మోషేకు దేవుడు బయలుపరచిన ధర్మశాస్త్రము అబ్రాహాముకు దేవుడు బయలుపరచినదానికి విరుద్ధముగా ఉండుట అసాధ్యము. గలతీయులకు 3:21లో పౌలు చెప్పినట్లు, "ధర్మశాస్త్రము దేవుని వాగ్దానములకు విరోధమైనదా? అట్లనరాదు!"

మోషే దినములలోని ఇశ్రాయేలీయులు ఆయన ఆజ్ఞలను పాటించాలని ఆయన కోరిన విధముగానే, అబ్రాహాము దినములలో కూడా దేవుడు సత్క్రియలను లేక తన ఆజ్ఞల పట్ల విధేయతను ఆశించాడు అని ఆదికాండములోని అబ్రాహాము వృత్తాంతములు స్పష్టము చేస్తాయి. అయితే గలతీయలో ఉన్న అబద్ధ బోధకులు విధేయతను గూర్చిన ఒక ప్రాముఖ్యమైన సత్యమును గమనించుటలో విఫలమయ్యారు. అబ్రాహాము మరియు మోషేతో దేవుడు చేసిన నిబంధనలలో — లేక బైబిలు అంతటిలో — దేవుని ఆజ్ఞలకు విధేయత దేవుని ఎదుట నీతిని సంపాదించుకొనుటకు మార్గము కాదు. విశ్వాసము ద్వారా తాము పొందుకొనిన నీతి అను ఉచిత బహుమానమునకు నిజమైన విశ్వాసులు కృతజ్ఞతను తెలియజేసిన మార్గము ఇది. ధర్మశాస్త్రము విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటను కొట్టివేయుటకు చేర్చబడలేదుగాని, క్రీస్తు వైపుకు నడిపించుటకు చేర్చబడినది. కాబట్టి, అబ్రాహాముతో దేవుడు చేసిన వాగ్దానమునకు ఎవరు వారసులు కాగలరు?

**అబ్రాహాము సంతతి.** పౌలు చేసిన వాదన యొక్క ఐదవ భాగములో, అబ్రాహాము యొక్క పరిపూర్ణమైన నీతిగల కుమారుడు, ఆయన నిజమైన సంతతియైన క్రీస్తుకు చెందిన ప్రతి ఒక్కరికి దేవుని ఆశీర్వాదములు కలుగుతాయని అతడు స్పష్టము చేశాడు. గలతీ 3:16, 29లో పౌలు వ్రాసిన విధముగా:

> అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులనుగూర్చి అన్నట్టు—నీ సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే—నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు... మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు (గలతీయులకు 3:16, 29).

పౌలు ఆదికాండములోని నివేదికను చదువుచుండగా, దానిని అతడు 22:18లో గమనించాడు, హెబ్రీ పదమైన *జేర* (זֶרַע) — ఇక్కడ సంతానము అని అనువదించబడింది —ఏకవచనమైయున్నదిగాని బహువచనము కాదు. దేవుని ఆశీర్వాదములు మొదట అబ్రాహామునకు కలిగాయి, మరియు తరువాత ఆయన ఏర్పరచుకొనిన సంతతి, ఆయన కుమారుడైన ఇస్సాకు ద్వారా తరువాత తరములకు అందించబడినవి. ఈ కారణం చేత, అబ్రాహాము యొక్క స్వాస్థ్యము అబ్రాహాము పిల్లలందరికీ వ్యక్తిగతముగా ఇవ్వబడలేదుగాని, తరువాత వచ్చువారికి ప్రతినిధియైన ఇస్సాకుకు ఇవ్వబడినది. **మరియు అంత్య దినములలో క్రీస్తు యొక్క ప్రత్యక్షత వెలుగులో, క్రీస్తు దేవుని పిల్లలకు ప్రతినిధి అయిన అబ్రాహాము చివరి వారసుడు లేక సంతతి అని పౌలు గ్రహించాడు.** అబ్రాహామునకు ఇవ్వబడిన వాగ్దానములన్నిటికీ క్రీస్తు వారసుడైయున్నాడు, మరియు క్రీస్తుకు చెందిన ప్రతి యూదుడు మరియు అన్యుడు నిత్య రక్షణ అను అబ్రాహాము స్వాస్థ్యమును పొందుకుంటాడు. ఈ విధానములన్నిటిలో, క్రీస్తునందు విశ్వాసము ద్వారా దేవుని ఆశీర్వాదములను పొందుకొనుట వలన అబ్రాహాము ఉదాహరణను అనుకరించు వారికి మాత్రమే నీతి కలుగుతుంది అని పౌలు కనుపరచాడు. మరియు ధర్మశాస్త్ర క్రియల మీదగాక దేవుని వాగ్దానముల మీద విశ్వాసముంచుట ద్వారా రక్షణ కలుగుతుంది అని అతడు నిర్ధారించాడు.

## ప్రస్తుత అనుభవము (4:12-20)

గలతీయుల యొక్క ఆరంభ రక్షణ అనుభవము మరియు అబ్రాహాము విశ్వాసమును గూర్చి బైబిలు కథనమునకు సంబంధించిన వేదాంతశాస్త్ర రుజువులను అందించిన తరువాత, గలతీ. 4:12-20లో పౌలు గలతీయుల యొక్క ప్రస్తుత అనుభవమును గూర్చి మాట్లాడాడు. 4:15, 16లో అతడు వ్రాసిన మాటలను వినండి:

> మీరు చెప్పుకొనిన ధన్యత ఏమైనది? ... నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా? (గలతీయులకు 4:15-16).



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

ఇక్కడ పౌలు గలతీయుల యొక్క ఆత్మీయ శ్రేయస్సును గూర్చి మరియు అది వారి దయనీయమైన ఆత్మీయ స్థితిని బయలుపరచిన విధానమును గూర్చి చింతించాడు. రక్షణ అనునది క్రీస్తునందు విశ్వాసము ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది అను శుభవార్తను గలతీయులు విడిచిపెట్టినప్పుడు, గలతీ. 5:22 ప్రకారం ఆత్మఫలమైన ఆనందమును వారు కోల్పోయారు. పౌలు విరోధుల యొక్క బోధనలో ఏదో తేడా ఉన్నదని ఈ నష్టము గలతీయులకు ఒక హెచ్చరికను ఇచ్చియుండవచ్చు.

**మన క్రైస్తవ జీవితములలో మనము సరియైన దిశలో వెళ్లుచున్నామో లేదో విశ్లేషించుకొనుటకు అనేక మార్గములు ఉన్నాయి.** ఈ మార్గములలో ఒకదానిని పౌలు గలతీయులకు తెలియజేశాడు — వారు పరిశుద్ధాత్మలోని ఆనందమును కోల్పోవుట. ఇప్పుడు, ఏదో ఒక విధముగా గలతీయ సంఘములు సంతోషమును మరియు ఆనందమును వెదకాలని పౌలు ఏ విధంగా కూడా చెప్పుట లేదు. యేసు కూడా అన్ని వేళల ఆనందముగా ఉండలేదు. అయితే విభజన మరియు కలహముల కారణముగా ఒకప్పుడు ఆనందముగా ఉన్న వారి సంఘములు ఇప్పుడు చిన్నాభిన్నమైపోయాయి అని వారు గుర్తించాలని అతడు కోరాడు. వారిలో కొందరు పౌలుకు విరోధులగుట కూడా మొదలుపెట్టారు. సంఘములో ఐక్యత లేకపోవుట ఏదో తేడాగా ఉన్నదని సూచించింది. మరియు వారు ఆనందమును కోల్పోవుటకు కారణం, వారు అబద్ధ బోధను హత్తుకొనుట మరియు వారి మధ్య ఆత్మను చల్లార్చుట అయ్యున్నది అని పౌలు సూచించాడు.

## అబ్రాహాము భార్యలు మరియు కుమారుడు (4:21-31)

అబద్ధ బోధకులకు విరోధముగా పౌలు తన వ్యాజ్యమును చేసిన నాల్గవ మార్గము గలతీ. 4:21-31లో అబ్రాహాము భార్యలు మరియు కుమారులను గూర్చిన బైబిలు నివేదిక మీద దృష్టిపెట్టుట ద్వారా అయ్యున్నది. అబ్రాహామునకు ఇద్దరు కుమారులు కలరు: తన భార్యయైన శారాకు పుట్టిన ఇస్సాకు, మరియు శారా దాసురాలైన హాగరుకు పుట్టిన ఇష్మాయేలు. గలతీ. 4:24లో, ఈ ఇద్దరు తల్లులు మరియు కుమారుల మధ్య ఉన్న భిన్నత్వములను "అలంకార రూపకముగా చెప్పవచ్చు" అని పౌలు వ్యాఖ్యానించాడు. అనగా, ఈ తల్లులు మరియు కుమారులతో అబ్రాహాము యొక్క చారిత్రిక సంకర్షణలు గలతీయులు అనుసరించదగిన రెండు మార్గములకు అనుసంధానముగా ఉన్నాయని అతని అర్థమైయున్నది: దేవుని వాగ్దానముపై విశ్వాసము గల మార్గము మరియు శరీర సంబంధమైన మార్గము. ఒక వైపున, శారా మరియు ఇస్సాకు జననము విషయములో అబ్రాహాము విశ్వాస మార్గమును అనుసరించాడు. మరొక వైపున, హాగరు మరియు ఇష్మాయేలు విషయములో అబ్రాహాము శరీర సంబంధమైన మార్గమును అనుసరించాడు.

ఆదికాండము 15 ప్రకారం, దేవుడు అబ్రాహాముతో నిబంధన చేసి, తన భార్యయైన శారా ద్వారా వారసుని ఇస్తానని వాగ్దానము చేశాడు. అయితే శారా గొడ్రాలుగా ఉండి, పిల్లలను కను వయస్సు మించినదైయున్నది కాబట్టి, ఆమె ద్వారా వారసుని పొందుటకు అబ్రాహాము దేవుని నిబంధనా

వాగ్దానము మీద విశ్వాస ముంచవలసియుండినది. ఆయన వాక్యమును నెరవేర్చు విషయములో దేవుని నమ్ముట ద్వారా, శారా ఇస్సాకును కనినది. ఇస్సాకు వాగ్దాన పుత్రుడు, అబ్రాహాము వారసుడు మరియు అతని తరువాత దేవుని నమ్మువారందరి కొరకు దేవుని ఆశీర్వాదమునకు తెచ్చు మార్గము అయ్యున్నాడు. ఈ భావనలో, క్రీస్తు యొక్క నిజమైన సువార్తను నమ్మువారందరు క్రీస్తునందు దేవుని వాగ్దానములను నమ్ముట ద్వారా రక్షింపబడతారు. 4:26లో పౌలు సెలవిచ్చినట్లు, క్రీస్తునందు విశ్వాసముంచు ప్రతివారు, ఇప్పుడు క్రీస్తు పాలించుచున్న పరలోకములో "పైనున్న యెరూషలేము"నకు చెందినవారైయున్నారు. క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు ఈ నూతన యెరూషలేమును తనతో కూడా తీసుకొని వస్తాడు.

అయితే, ఆదికాండము 16 మనకు చెబుతున్నట్లు, ఇస్సాకు జన్మించుటకు ముందు, దేవుడు వాగ్దానము చేసిన కుమారుని కొరకు ఎదురు చూస్తూ అబ్రాహాము అలసిపోయాడు. కాబట్టి, అతడు బిడ్డను కనుటకు శారా దాసీ అయిన హాగరు వైపుకు తిరిగాడు. అబ్రాహాము తన విశ్వాస విషయములో తొట్రిల్లి మానవ ప్రయత్నము ద్వారా, శరీర కృషి ద్వార తన స్వాస్థ్యమును కొనసాగించగోరాడు. హాగరు అతని కొరకు ఇష్మాయేలును కనినది, కాని ఇష్మాయేలు శరీర సంబంధమైన బిడ్డ అయ్యున్నాడు. కాబట్టి, అబ్రాహామునకు వారసునిగా దేవుడు అతనిని తిరస్కరించాడు, మరియు అతడు శరీర క్రియల ద్వారా రక్షణను పొందుకొనుటకు ప్రయత్నించువారందరికీ ప్రతినిధి అయ్యాడు. ఈ భావనలో, మోషే ధర్మశాస్త్రము మానవ ప్రయాస ద్వారా నీతిమంతులుగా తీర్చబడు మార్గమును అందించింది అని తప్పుగా నమ్ము ప్రతి ఒక్కరు భూమి మీద ఉన్న "ప్రస్తుత యెరూషలేము"లో భాగమైయున్నారు. పౌలు దినములలో, యెరూషలేము తిరుగుబాటు మరియు వేషధారణతో కూడిన ధర్మశాస్త్రవాదముతో నిండియుండినది — క్రీ.శ. 70లో దేవుని శాపమును పొందుకొని నాశనమైన పట్టణము. అబ్రాహాము భార్యలు మరియు కుమారుల మధ్య ఈ వ్యత్యాసమును వెలికి తీసిన తరువాత, గలతీ. 4:31లో పౌలు ఈ విధముగా ముగించాడు:

> కాగా సహోదరులారా, మనము స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము కాము (గలతీ. 4:31).

దేవుని వాగ్దానము మీద విశ్వాసము దేవుని ఎదుట నీతిమంతులుగా ఎంచబడుటకు మరియు దేవుని తీర్పు నుండి తప్పించుకొనుటకు ఏకైక మార్గమైయున్నది. అబ్రాహాము దినమున, ప్రతి యుగములోని విశ్వాసులు నీతిమంతులుగా తీర్చబడ్డారు, చేర్చబడ్డారు మరియు అబద్ధ బోధకులు బోధించినట్లు తమ సొంత శక్తితో గాక దేవుని వాగ్దానముల మీద విశ్వాసము కలిగియుండుట ద్వారా నీతిగా జీవించుటకు బలపరచబడ్డారు.

కాబట్టి, గలతీ పత్రికలోని నాల్గవ ప్రధాన భాగములో, విశ్వాసులు విశ్వాసము ద్వారా మాత్రమే దేవుని ఎదుట నీతిమంతులుగా ఎంచబడతారు అని వివరించుటకు పౌలు నాలుగు ముఖ్యమైన వాదనలను లేక వేదాంతశాస్త్రము రుజువులను ఇచ్చాడు. 1-4 అధ్యాయములలోని విషయములను



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

మనస్సులో ఉంచుకొని, పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క చివరి ప్రధానమైన భాగమును క్రోడీకరించుటకు మనము సిద్ధముగా ఉన్నాము: 5:1-6:10లో అతని ఆచరణాత్మక ఉపదేశములు ఈ అధ్యాయములలో, గలతీయలో అబద్ధ బోధకులు సృష్టించిన అనేక సమస్యలను గూర్చి పౌలు మాట్లాడాడు.

## ఆచరణాత్మక ఉపదేశములు (5:1-6:10)

ఈ వచనములలో పౌలు అనేక ఆచరణాత్మక ఉపదేశములను ఇచ్చాడు, కాని ఇక్కడ అతని ఆలోచనలను మూడు ముఖ్య శీర్షికల క్రింద మనము సంగ్రహించవచ్చు: 5:1-15లో క్రీస్తునందు బాధ్యతాయుతమైన స్వాతంత్ర్యము; 5:16-26లో పరిశుద్ధాత్మ శక్తి; మరియు 6:1-10లో దైవిక తీర్పు. క్రీస్తునందు బాధ్యతాయుతమైన స్వాతంత్ర్యముపై పౌలు పెట్టిన ఉద్ఘాటనను ముందుగా చూద్దాము.

### క్రీస్తునందు స్వాతంత్ర్యము (5:1-15)

5:1-15లో, క్రీస్తునందు తాము కలిగియున్న స్వాతంత్ర్యమునకు నమ్మకముగా ఉండమని పౌలు గలతీయులకు పిలుపునిచ్చాడు. అతని ఆలోచన ఇక్కడ ఎంతో సమతుల్యముగా ఉన్నది. మొదటిగా, క్రైస్తవ స్వాతంత్ర్యమును అనుసరించవలసిన అవసరతను అతడు ఉద్ఘాటించాడు. 5:1లో అతని మాటలను వినండి:

> ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసియున్నాడు. కాబట్టి, మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కు కొనకుడి (గలతీ. 5:1).

అతని మొదటి మిషనరీ యాత్రలో, పౌలు అన్యులను క్రైస్తవ విశ్వాసములోనికి నడిపించి, యూదుల ధర్మశాస్త్రవాదము యొక్క కోరల నుండి వారిని స్వతంత్రులను చేశాడు. మరియు వారు క్రీస్తునందు స్వతంత్రులైయుండాలని అతడు కోరాడు: గలతీయులకు 5:2-3లో అతడు వ్రాసినట్లు:

> చూడుడి; మీరు సున్నతి పొందినయెడల క్రీస్తువలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను. ధర్మశాస్త్రము యావత్తు ఆచరింప బద్ధుడై యున్నాడని సున్నతిపొందిన ప్రతిమనుష్యునికి నేను మరల దృఢముగ చెప్పుచున్నాను (గలతీ. 5:2-3).

గలతీయలో ఉన్న అబద్ధ బోధకులు గలతీయలోని క్రైస్తవులకు వేషధారణతో కూడిన స్వనీతి మీద ఆధారపడియున్న ధర్మశాస్త్ర వ్యవస్థను పరిచయం చేశారు. క్రీస్తు మీద గాక ధర్మశాస్త్రము పట్ల చూపు విధేయత మీద ఆధారపడియుండమని వారు గలతీయ విశ్వాసులకు బోధించారు. అయితే సున్నతి యొక్క అవసరతను గూర్చి బోధించుట ద్వారా, నెరవేర్చుటకు అసాధ్యమైన, ధర్మశాస్త్రమంతటి పట్ల పూర్ణ



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

విధేయత చూపునట్లు ఈ క్రైస్తవులను బద్ధులనుగా చేశారు. కాబట్టి, గలతీయులు ఒక కీలకమైన ఎంపికను చేయవలసియుండెను. క్రీస్తునందు విశ్వాసము ద్వారా రక్షణ అను స్వాతంత్ర్యమును వారు ఎంపిక చేసుకొనవచ్చు లేక పూర్ణ ధర్మశాస్త్రమునకు విధేయత చూపుటలో వారు కలిగియున్న అసమర్థత వలన పాపమునకు బానిసగా ఉండుటకు ఎంచుకొనవచ్చు. ఒకటి రక్షణలోనికి నడిపించింది, మరొకటి తీర్పును కొనితెచ్చింది. అయినప్పటికీ, క్రైస్తవ నైతిక బాధ్యతను ఉద్ఘాటించుట ద్వారా క్రైస్తవ స్వాతంత్ర్యమును సమర్థించు విధానమును పౌలు సమతుల్యము చేశాడు. యూదా ఆచారముల నుండి వారు పొందిన క్రైస్తవ స్వాతంత్ర్యమును దేవుని నైతిక ఆజ్ఞలను తృణీకరించుటకు హేతువుగా చేసుకొనవద్దని అతడు గలతీయులను హెచ్చరించాడు. 5:13లో అతడు ఇలా వ్రాశాడు:

> సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక్రియలకు హేతువు చేసికొన[కుడి] (గలతీ. 5:13).

నీతిమంతులుగా చేయబడుటకు మాధ్యమముగా మరియు నీతిగా జీవించుటకు శక్తిని అనుగ్రహించుటకు క్రీస్తు గలతీయ క్రైస్తవులను ధర్మశాస్త్రము యొక్క బానిసత్వము నుండి విడిపించాడు. అయినను, ధర్మశాస్త్రము యొక్క మూల ఆధారము అయిన దేవుని పరిశుద్ధ స్వభావమును ఉల్లంఘించుటకు తమ స్వాతంత్ర్యమును గలతీయులు ఉపయోగించకూడదని పౌలు కోరాడు.

> "ఓహ్, రక్షణ పొందుటకు నేను ధర్మశాస్త్రమును అనుసరించవలసిన పనిలేదు. ఓహ్, నీతిధర్మశాస్త్రమునకు సంబంధించినది కాదు," అని నేను అనుకోకుండా కనుగొంటే, అప్పుడు నేనంటాను కదా … "నేను ఏమి చేయవలసిన పని లేదు. నాకు నచ్చిన పని నేను చేయవచ్చు. ఎలాంటి నియమములు లేవు. ఇది అద్భుతము. నన్ను నేను సేవించుకోగలను." అయితే మనము ఒకరి కొరకు ఒకరము మరియు దేవుని కొరకు స్వతంత్రులుగా చేయబడితిమి అను విషయమును ఇది తప్పిపోతుంది, ఎందుకంటే మనము నీతిమంతులుగా చేయబడుటకు ఇక "క్రియల" మీద ఆధారపడవలసిన పనిలేదు కాబట్టి, ఇది ఇక మనలను గూర్చినది కాదు. అయితే మనము నీతిమంతులము కాబట్టి, మనము మన భవిష్యత్తును గూర్చి, పునరుద్ధరించబడిన మనలను గూర్చి, మనస్సులో పూర్తిగా పరిశుద్ధపరచబడిన మనలను గూర్చి ఒక దర్శనమును కలిగియుండవచ్చు, మరియు దేవుడు మనలను ఇంతకు ముందు చేసిన విధముగా మారుటకు, దేవుడు మనలను పిలచిన పిలుపునకు అనుగుణంగా జీవించుటకు మనము పని చేయుచున్నాము, ఎందుకంటే మనము ఇప్పటికే ఆయనయందు ఉన్నాము.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

— డా. టిం సాన్స్బరీ

## పరిశుద్ధాత్మ శక్తి (5:16-26)

క్రీస్తునందు స్వాతంత్ర్యము మరియు నీతిగల జీవనము పట్ల సమతుల్య ధోరణిని స్థిరపరచిన తరువాత, గలతీ. 5:16-26లో పరిశుద్ధాత్మ శక్తి యొక్క ప్రాముఖ్యతను గూర్చి పౌలు మాట్లాడాడు. మానవ కృషి మీద ఆధారపడియున్న వేషధారణతో కూడిన ధర్మశాస్త్రవాదము లేకుండా పాపమును ఎదురించుటకు గలతీయులు ఎలా బలపడగలరు? పౌలు మాటల ప్రకారం, ప్రతి విశ్వాసి బలమును పొందుకొనుట కొరకు శరీరము మీద గాక పరిశుద్ధాత్మ కుమ్మరింపు మీద ఆధారపడాలి. దీనిని గూర్చి 5:16, 25లో అతడు వివరించిన విధానమును వినండి:

> నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు... మనము ఆత్మ ననుసరించి జీవించువారమైతిమా ఆత్మను అనుసరించి క్రమముగా నడుచుకొందము (గలతీ. 5:16, 25).

పౌలు ఆలోచన ప్రకారం, క్రీస్తునందు పరిశుద్ధ జీవితమును జీవించుటకు ఏకైక మార్గము దేవుని ఆత్మ మీద ఆధారపడి ఆయనను అనుసరించుట అయ్యున్నది. ఇప్పుడు, పౌలు పరిశుద్ధాత్మను లేఖనము యొక్క నైతిక బోధనలకు పైగా లేక విరోధముగా ఉంచలేదు అని గుర్తుంచుకొనుట ఎల్లప్పుడు ప్రాముఖ్యమైయున్నది. పౌలు ఆలోచన ప్రకారం, ఆత్మ ద్వారా జీవించుట అంటే దేవుని వ్రాయబడిన ప్రత్యక్షతను విడిచిపెట్టుట కాదు. దేవుని ఆత్మ దేవుని ప్రజలను ఎల్లప్పుడు పాత మరియు క్రొత్త నిబంధనలో బయలుపరచబడిన విధముగా వ్రాయబడిన దేవుని వాక్యమునకు ఆధారముగా జీవించునట్లు నడిపిస్తుంది. అయితే ఆత్మ ఆధారముగా జీవించుట అంటే వ్రాయబడిన వాక్యభాగముల యొక్క బోధనలకు కట్టుబడియుండుట మాత్రమే కాదు. దీనిలో దేవుడు ఆజ్ఞాపించినదానిని నెరవేర్చుటకు ఆత్మ శక్తి మీద ఉద్దేశపూర్వకముగా ఆధారపడుట కూడా భాగమైయున్నది. దేవుని ఆత్మ మీద ఆధారపడుట ద్వారా, మనము శరీర ఆశలను నెరవేర్చము.

## దైవిక తీర్పు (6:1-10)

పరిశుద్ధాత్మ శక్తి ద్వారా క్రీస్తునందు స్వాతంత్ర్యమును గూర్చి పౌలు ఇచ్చిన ఉపదేశములతో పాటుగా, దైవికమైన తీర్పును గూర్చి మాట్లాడుట ద్వారా అభ్యాసిక విషయములను గూర్చిన సంభాషణను కూడా పౌలు క్రోడీకరించాడు. 6:7-9లో అతడిచ్చిన తీవ్రమైన హెచ్చరికను వినండి:

> మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు; మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛలనుబట్టి విత్తువాడు తన శరీరమునుండి క్షయమను పంట కోయును, ఆత్మనుబట్టి విత్తువాడు ఆత్మనుండి నిత్య జీవమును

> పంట కోయును. మనము మేలుచేయుటయందు విసుకక యుందము. మనము అలయక మేలు చేసితిమేని తగినకాలమందు పంట కోతుము (గలతీ. 6:7-9).

గలతీయుల యొక్క తుది గమ్యమును గూర్చి పౌలు బహుగా ఆందోళన చెందాడు. క్రీస్తు యొక్క నిజమైన విశ్వాసులు ఏనాడు తమ రక్షణను కోల్పోరు అని అతనికి తెలుసు. అయితే విశ్వాసమును ఒప్పుకొను ప్రతి ఒక్కరికి రక్షింపబడు విశ్వాసము ఉండదు అను విషయము కూడా అతనికి తెలుసు. కాబట్టి, రాబోవు దేవుని తీర్పును మరచిపోవద్దని అతడు గలతీయలోని సంఘములకు హెచ్చరించాడు. మరియు ఈ హెచ్చరిక వారు రక్షణ కొరకు క్రీస్తు మీద మరియు పరిశుద్ధాత్మ మీద ఆధారపడునట్లు వారిని ప్రోత్సహిస్తుంది అని ఆశించాడు.

పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క ఈ క్లుప్త ఆకారమును మనస్సులో ఉంచుకొని, పౌలు గలతీయలోని అబద్ధ బోధకులను అనేక విధములుగా ఖండించాడు అని మనము చూడవచ్చు. పౌలు లోతైన వ్యక్తిగత ప్రకటనలు చేస్తూ గలతీయులతో మాట్లాడాడు, వారిని నిజమైన సువార్తను నమ్మమని కోరాడు, మరియు సువార్తకు — అనగా అతడు వారికి ఇంతకు ముందు ప్రకటించిన సువార్తకు — అనుగుణంగా జీవించమని వారికి ఉపదేశించాడు. క్లుప్తంగా, అబద్ధ బోధకులను తిరస్కరించమని మరియు క్రియల మూలముగాగాక విశ్వాసము ద్వారా కలుగు నీతిని గూర్చిన సువార్తను హత్తుకోమని పౌలు గలతీయులకు ఉపదేశించాడు.

ఇప్పటి వరకు, గలతీయలోని సంఘములకు పౌలు వ్రాసిన పత్రిక యొక్క నేపథ్యమును మరియు అతని పత్రిక యొక్క మౌలిక నిర్మాణము మరియు విషయములను మనము చూశాము. ఇప్పుడు మూడవ అంశమును చూచుటకు మనం సిద్ధముగా ఉన్నాము: గలతీయులకు వ్రాసిన పత్రిక పౌలు యొక్క కేంద్ర వేదాంతశాస్త్ర దృక్పధములను ఏ విధముగా ప్రతిబింబిస్తుంది.

## వేదాంతశాస్త్ర దృక్పధములు

అన్యులు సున్నతి పొందాలని అబద్ధ బోధకులు ఇచ్చిన పిలుపును పౌలు ప్రస్తావించిన విధానమును చూచుట చాలా సులభమే, కాని వాస్తవమేమిటంటే, నేడు చాలా తక్కువమంది క్రైస్తవులు సున్నతిని గూర్చిన ప్రశ్నలను ఎదుర్కొంటారు. కాబట్టి, గలతీయులకు వ్రాసిన పత్రిక నేడు మనకు ఏమి బోధిస్తుంది? ప్రతి యుగములో క్రైస్తవులకు గలతీయులకు వ్రాసిన పత్రిక ఎంత ప్రాముఖ్యమైయున్నదో చూచుటకు, అది పౌలు వేదాంతశాస్త్రము యొక్క మూలాంశమును ఎలా ప్రతిబింబించినదో కూడా మనము చూడవలసియున్నది. గలతీయులకు వ్రాసిన పత్రికలో పౌలు వ్రాసినవన్నీ ఇంచుమించు, గలతీయలో ఉన్న అబద్ధ బోధకులు క్రైస్తవ విశ్వాసములోని ఒక కీలకమైన కోణమును — అనగా యేసు

అంత్య దినములను లేక చివరి దినములను, నిత్య తీర్పు మరియు రక్షణ యుగమును ఆరంభించాడు అను వాస్తవమును — గుర్తించుటలో విఫలమయ్యాడు అను నమ్మకము మీద ఆధారితము చేశాడు.

పౌలు పత్రికలలోని విశేషమైన బోధనలను మరియు అతని ఆధారిత వేదాంతశాస్త్ర వ్యవస్థను వ్యత్యాసపరచుట సహాయకరముగా ఉంటుంది అని ఈ పాఠ్య క్రమములోని మునుపటి పాఠం నుండి మీరు జ్ఞాపకము చేసుకోవచ్చు. అన్య క్రైస్తవులు సున్నతి ఆజ్ఞకు లోబడాలని గలతీయలోని అబద్ధ బోధకులు ఇచ్చిన పిలుపును పౌలు మరలా మరలా సరిచేశాడు. సున్నతికి సంబంధించిన విషయములు మరియు విశ్వాసము ద్వారా నీతి అను విషయములను చర్చించుటకు అతడు ఎంతో సమయమును గడిపాడు. అయితే సున్నతి మరియు దేవుని ఎదుట నీతిని గూర్చి పౌలు చేసిన సూటైన వ్యాఖ్యలు మరింత మౌలికమైన వేదాంతశాస్త్ర నిర్ధారణల యొక్క వ్యక్తీకరణలు అయ్యున్నవి. గలతీయ పత్రికలో అతని యొక్క బోధన అతని కేంద్ర యుగాంతశాస్త్ర అభిప్రాయముల యొక్క *అనువర్తనము* అయ్యున్నది.

యేసు మరియు క్రొత్త నిబంధన రచయితలందరి వలె, రాబోవు గొప్ప యుగము క్రీస్తు మరణము, పునరుత్థానము మరియు ఆరోహనములో ఆరంభమైనవి అని పౌలు బోధించాడు. అయితే క్రీస్తు మహిమలో తిరిగివచ్చినప్పుడు జరుగు అంతిమ నెరవేర్పుకు ముందు ఈ యుగము యొక్క శ్రమలు పూర్తిగా మాయమైపోవు అని కూడా అతడు బోధించాడు. మరియు క్రైస్తవులు మనము "మన మధ్యన ఉన్నది కాని ఇంకా రాలేదు" అని మనము పిలచు కాలములో నివసించుచున్నారు అని దీని అర్థము, ఇది పాపము మరియు మరణముతో నిండియున్న ఈ యుగము రాబోవు నిత్య రక్షణ యుగముతో అతివ్యాప్తి కలిగియున్న యుగమైయున్నది.

అయితే ఈ యుగము మరియు రాబోవు యుగము ఒకేసారి ఉనికిలో ఉంటాయి అను వాస్తవము గలతీయలో తీవ్రమైన సమస్యలకు దారితీసింది. సున్నతి, నీతిమంతులుగా తీర్చబడుట వంటి విషయములను గూర్చి గలతీయలోని వివాదములు మరింత మౌలికమైన సమస్యకు గురుతులుగా ఉన్నాయి. గలతీయలోని అత్యంత మౌలికమైన తప్పిదము ఏమిటంటే, క్రీస్తు తన మరణ పునరుత్థానముల ద్వారా రాబోవు యుగమును తీసుకొని వచ్చిన పరిమాణమును అబద్ధ బోధకులు తీవ్రముగా తక్కువ అంచనా వేశారు. రాబోవు యుగములో ఎంత భాగము ఇప్పటికే వచ్చియున్నది అను విషయమును గ్రహించుటలో వారు విఫలమయ్యారు. ఫలితంగా, ఈ అబద్ధ బోధనను మనము, "గ్రహింపబడని యుగాంతశాస్త్రము" అని పిలువవచ్చు, అనగా వారి అభిప్రాయములు క్రీస్తు మొదటి రాకడ యొక్క ప్రాముఖ్యతను తక్కువచేశాయి. గలతీయ సంఘములలో ఉన్న సమస్యలకు ఈ తప్పిదము ఏ విధముగా కేంద్రమైయున్నదో మనము చూసినప్పుడు, గలతీయులకు వ్రాసిన పత్రిక ప్రతి యుగములోని క్రైస్తవులకు ఏ విధముగా అనువర్తించబడుతుందో మనము స్పష్టముగా చూడవచ్చు. ఏదో ఒక విధముగా, క్రీస్తు రాబోవు యుగమును మన జీవితములలోనికి ఎంత వరకు తీసుకొనివచ్చాడు అను విషయమును తక్కువ అంచనా వేయునట్లు మనమంతా శోధింపబడతాము.

ఇప్పుడు, అబద్ధ బోధకులు బోధించిన "గ్రహింపబడని యుగాంతశాస్త్రము" మీద పౌలు గలతీ పత్రికలోని ప్రతి భాగములోను దాడిచేశాడు. అయితే పౌలు తన మూల వేదాంతశాస్త్ర దృక్పథములను ఈ



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

సమస్యకు అనువర్తించిన ఆరు భాగముల మీద మనము దృష్టిపెడదాము: మొదటిగా, క్రీస్తును గూర్చి అతడిచ్చిన వర్ణన; రెండవదిగా, సువార్త మీద అతడు పెట్టిన దృష్టి; మూడవదిగా, మోషే ధర్మశాస్త్రము; నాల్గవదిగా, క్రీస్తుతో ఐక్యత అను సిద్ధాంతము; ఐదవదిగా, క్రైస్తవుని జీవితములో పరిశుద్ధాత్మ యొక్క ఉనికి మీద అతడు పెట్టిన ఉద్ఘాటన, మరియు ఆరవదిగా, నూతన సృష్టి అను తన సిద్ధాంతమును అతడు చివరిగా ఉపయోగించుట. పత్రిక యొక్క పరిచయములో పౌలు క్రీస్తును వర్ణించిన విధానమును మొదట చూద్దాము.

## క్రీస్తు

గలతీ. 1:3-4లో, యేసును గూర్చి ఈ విధముగా వర్ణిస్తూ అతడు చివరి లేక అంత్య దినములను గూర్చిన తన సిద్ధాంతమును గూర్చి మాట్లాడాడు:

> తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక. మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములోనుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్ను తాను అప్పగించుకొనెను (గలతీ. 1:3-4).

గలతీయుల కొరకు కేవలం తండ్రి మరియు క్రీస్తు యొక్క ఆశీర్వాదములను మాత్రమే పౌలు కోరలేదు అని గమనించండి. బదులుగా, తండ్రి కుమారుని పంపియున్న ఉద్దేశ్యమును అతడు తెలియజేయుచున్నాడు. అతడు ఇక్కడ చెప్పినట్లు, "ప్రస్తుతపు దుష్టకాలము నుండి [మనలను] విమోచింపవలెనని" యేసు పంపబడెను. "ప్రస్తుతపు దుష్టకాలము" అను వ్యక్తీకరణ మనము ఇంతకు ముందే సుపరిచితులమైన సామాన్య యూదుల పదజాలమునకు అనుసంధానముగా ఉన్నది. "ప్రస్తుతపు దుష్టకాలము" మెస్సీయ యొక్క రాకకు ముందు పాపము మరియు తీర్పుతో నిండిన యుగమైన "ఈ యుగమునకు" పర్యాయపదముగా ఉన్నది. కాబట్టి, క్రైస్తవులను ప్రస్తుతపు దుష్టకాలము నుండి విమోచించుటకు వచ్చినది క్రీస్తే అని వర్ణిస్తూ పత్రికను ఆరంభించుట ద్వారా, క్రీస్తు లేక మెస్సీయ అయిన యేసు రాబోవు యుగములోనికి క్రైస్తవులను విమోచించుటకు వచ్చినవాడు అని అతడు చూపుచున్నాడు. అలా చేయుట ద్వారా, క్రీస్తు లోకములో గొప్ప మార్పులను కలిగించాడు. అనేకమంది విశ్వాసులు ఈ గొప్ప మార్పులను చూడలేకుండా ఉండునట్లు గలతీయలోని అబద్ధ బోధకులు వారిని భ్రమపెట్టారు. సాంప్రదాయిక నిబంధన చిహ్నమైన సున్నతిలోనికి తిరిగివెళ్లుటను వారు ఉద్ఘాటించుటలో ఇది మరింత స్పష్టముగా కనబడుతుంది. ఇశ్రాయేలులోని అనేక సాంప్రదాయములు వేషధారణగా మరియు ధర్మశాస్త్రవాదముగా మారిపోయి, పాపముతో నిండియున్న "ఈ యుగమును" ప్రతిబింబించాయి. మరియు ఇప్పుడు "రాబోవు యుగములో" నివసించుచున్నవారు ఈ సాంప్రదాయములను తిరస్కరించవలసియున్నది. విశ్వాసులను ఈ యుగము మరియు దాని పాత

మార్గములలో నుండి విడిపించుటకు యేసు వచ్చాడని పౌలు బోధించాడు. ఈ సత్యమును సిద్ధాంతముగా లేక అలవాటుగా తిరస్కరించుట స్వయంగా యేసు యొక్క సారమును తిరస్కరించుట అవుతుంది.

## సువార్త

గలతీయుల యొక్క గ్రహింపబడని యుగాంతశాస్త్రము పట్ల తన ఆందోళనను పౌలు బయలుపరచిన రెండవ మార్గము, అబద్ధ బోధకులతో తన అసమ్మతిని "సువార్త"కు సంబంధించిన విషయముగా వర్ణించుట అయ్యున్నది. గలతీ. 1:6-7లో పౌలు ఈ విషయమును సంగ్రహించిన విధానమును వినండి:

> భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదు... (గలతీ. 1:6-7).

ఇప్పుడు గలతీయలో ఉన్న అబద్ధ బోధకులు యేసును గూర్చి మాట్లాడుట మానలేదు అను నిశ్చయతను మనము కలిగియుండవచ్చు. వారు సువార్తను కలిగియున్న క్రైస్తవులుగానే తమను తాము పరిగణించుకున్నారు. కాబట్టి, పౌలు వారి సందేశమును "భిన్నమైన సువార్త" లేక "సువార్త కాదు" అని ఎందుకు పిలచాడు? ఈ వ్యాఖ్య యొక్క ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుటకు, "సువార్త" అను పదము — లేక కొన్నిసార్లు "సువర్తమానము" అని అనువదించబడిన పదము — గ్రీకు పదమైన ఇవంగెలియోన్ నుండి వెలువడుతుంది (εὐαγγέλιον). ఈ క్రొత్త నిబంధన గ్రీకు పదము పాత నిబంధన హెబ్రీ పదమైన *మెవసర్* (מְבַשֵּׂר) మీద ముఖ్యముగా అది యెషయా గ్రంథములో ఉపయోగించబడిన విధానము మీద ఆధారపడియున్నది. యెషయా 52:7లో ప్రవక్తయైన యెషయా యొక్క మాటలను వినండి:

> సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు సువర్తమానము ప్రకటించుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు, "నీ దేవుడు ఏలుచున్నాడని" సీయోనుతో చెప్పుచున్న వాని పాదములు పర్వతముల మీద ఎంతో సుందరములై యున్నవి (యెషయా 52:7).

ఈ వాక్యభాగములో, ఇశ్రాయేలు మీద చెర అను తీర్పు ముగించబడిన తరువాత దేవుడు దుష్టత్వము మీద జయమును ప్రకటించుటను గూర్చి యెషయా మాట్లాడుతున్నాడు. మరియు తన విరోధులకు తీర్పుతీర్చుట ద్వారా మరియు తన ప్రజలను దీవించుట ద్వారా మానవ చరిత్రలో దేవుడు తన పరిపాలనను స్థాపిస్తాడు అని వర్ణించుటకు అతడు "సువర్తమానము" అను పదమును ఉపయోగిస్తాడు. ఇక్కడ యెషయా చెప్పినట్లు, రక్షణ సువర్తమానము ఏమనగా, "నీ దేవుడు ఏలుచున్నాడు" — అనగా దేవుని పరిపాలన. చెర తరువాత దేవుని పరిపాలనను క్రొత్త నిబంధన "దేవుని రాజ్య సువార్త" అని పిలుస్తుంది, మరియు ఇది "రాబోవు యుగమునకు" మరొక పదమైయున్నది.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

కాబట్టి, అబద్ధ ప్రవక్తలది “అసలు సువార్త కాదు” అని పౌలు చెప్పినప్పుడు, వారు క్రీస్తు రాబోవు యుగమును, రక్షణ యుగమును, దేవుని రాజయ యుగమును తీసుకొని వచ్చిన విషయమును తిరస్కరించారు అని పౌలు చెబుతున్నాడు. ఇశ్రాయేలులోని అనేకమంది దేవుని తీర్పును పొందుటకు కారణమైన విషయములను — అనగా దేవుని ఎదుట నీతి ధర్మశాస్త్ర కార్యముల ద్వారా కలిగెను అను విషయమును — గూర్చి బోధించుచు అబద్ధ బోధకులు క్రైస్తవ సువర్తమానము యొక్క నిజమైన ప్రాముఖ్యతను తిరస్కరించారు. ఇక్కడ మరొకసారి, గలతీయలోని సమస్య యొక్క మూలము అబద్ధ బోధకులు గ్రహింపబడని యుగాంతశాస్త్రమును కలిగియుండుట అయ్యున్నది అని పౌలు బయలుపరచాడు. అబద్ధ బోధకులు పరిచయం చేసిన విఫలమైయ్యే మార్గములు, పాపబరితమైన ధర్మశాస్త్రవాదము క్రీస్తు దేవుని రాజ్యమును భూమి మీదికి తెచ్చినప్పుడు కలిగిన విప్లవాత్మకమైన మార్పులను తిరస్కరించినవి.

## ధర్మశాస్త్రము

పౌలు యొక్క యుగాంతశాస్త్రము తాను గలతీయులకు వ్రాసిన పత్రికను ప్రభావితము చేసిన మూడవ మార్గము అతడు మోషే ధర్మశాస్త్రమును సమీక్షించుటలో కనిపిస్తుంది. పౌలు ధర్మశాస్త్రము అను అంశమును గూర్చి ఈ పత్రికలో అనేకసార్లు మాట్లాడాడు, కాని 3వ అధ్యాయములో ఈ యుగము మరియు రాబోవు యుగమునకు సంబంధించి దాని ఉద్దేశ్యమును అతడు స్పష్టముగా తెలియజేశాడు.

ఇప్పుడు, అబ్రాహాము దినములలో దేవుడు స్పష్టముగా స్థిరపరచిన నీతి లేక నీతిమంతులుగా తీర్చబడు మార్గమును మోషే ధర్మశాస్త్రము కొట్టివేయలేదు అని ఈ పాఠములో ఇంతకు ముందు మనము చూశాము. విశ్వాసము ద్వారా నీతి అనునది లేఖనములన్నిటిలో రక్షణ మార్గమైయున్నది. అయితే ఈ సత్యము ఒక తీవ్రమైన ప్రశ్నను లేవనెత్తుతుంది. అలాంటప్పుడు మోషే ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యము ఏమిటి? దేవుడు ఇశ్రాయేలుకు మోషే ధర్మశాస్త్రమును ఎందుకు ఇచ్చాడు? 3:19లో పౌలు చెప్పిన మాటలను వినండి:

> ఆలాగైతే ధర్మశాస్త్ర మెందుకు? ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతి క్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను; అది మధ్యవర్తిచేత దేవదూతల ద్వారా నియమింపబడెను (గలతీ. 3:19).

పౌలు ఈ వాక్యభాగములో ఎంత ఖచ్చితముగా మాట్లాడుతున్నాడు అంటే ఇది కొన్నిసార్లు సందిగ్ధతకు దారితీస్తుంది. కాబట్టి, దీనిని మనము కొంత విడమరచాలి. మొదటిగా, ధర్మశాస్త్రము “అతిక్రమములనుబట్టి దానికి తరువాత ఇయ్యబడెను” అని పౌలు చెబుతున్నాడు. రోమా. 7:12 ప్రకారం, ధర్మశాస్త్రము స్వయంగా “పవిత్రమైనది, నీతిగలది మరియు మేలైనది.” అది దేవుని దృష్టిలో మంచి చెడ్డలను బయలుపరచింది. అయితే ధర్మశస్త్ర పాపమును పెంచింది అని చరిత్ర రుజువు చేసినట్లు పౌలు

గ్రహించాడు. రోమా. 5:20లో అతడు పలికినట్లు, ఆదాము "అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను." పాపము ఎలా విస్తరించింది?

మోషే ధర్మశాస్త్రము పాపమును మరియు దేవుని తీర్పును విస్తరింపజేసిన రెండు మౌలిక మార్గములను పాత నిబంధన ప్రవక్తలు మరియు స్వయంగా యేసు బయలుపరచారు. మొదటిగా, మోషే ధర్మశస్త్రము నుండి ఇశ్రాయేలులో ఉన్న అనేకమంది విధేయత మార్గమును నేర్చుకున్నప్పుడు, అది దేవుని మీద బహిరంగముగా తిరుగుబాటు చేయునట్లు వారిని పురికొల్పింది. వారు విచ్చలవిడిగా నిషేధించబడిన అనైతిత, విగ్రహారాధన, అన్యాయము మరియు హింసను అనుసరించారు. అయితే రెండవదిగా, వేషధారణతో కూడిన ధర్మశాస్త్రవాదమునకు అవకాశమునిచ్చుట ద్వార దేవుని ధర్మశాస్త్రము ఇశ్రాయేలులో అపరాధమును విస్తరింపజేసింది. ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట ద్వారా దేవుని సంతోషపరచుచున్నట్లు ఇశ్రాయేలులో అనేకమంది కనిపించారుగాని, వారు దేవుని ధర్మశాస్త్రమును బాహ్య మరియు ఎంపికతో కూడిన విధేయతను మాత్రమే కోరు స్వనీతి కార్యముల వ్యవస్థగా కుదించివేశారు. వారు తమ బలులను మరియు ప్రార్థనలను పెంచారు కాబట్టి, ఆహారపు నిషేధములను పాటించారు కాబట్టి, విశ్రాంతి దినమును ఆచరించుట మరియు సున్నతివంటివాటిని ఆచరించారు కాబట్టి దేవుని దృష్టిలో వారు నీతిమంతులైయున్నారు అని ఈ వేషధారులు అనుకున్నారు. అయినను, వారి హృదయములు దేవుని విషయములో కఠినమైనవి. వారి శరీరమందు సున్నతిపొందారుగాని, హృదయములు సున్నతిలేనివైయ్యాయి. కాబట్టి, వారు దేవునికి స్వామిభక్తిని చూపు *కదలికలను* మాత్రమే చేశారు కాబట్టి, వారు కూడా పాపము యొక్క శక్తి మరియు దేవుని తీర్పు క్రింద జీవించారు.

దీనికి తోడు, గలతీ. 3:19లో, "ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు" మోషే ధర్మశాస్త్రము ఇవ్వబడినది అని పౌలు తెలిపాడు. ఇక్కడ పౌలు క్రీస్తు రాబోవు యుగమును తీసుకొనివచ్చు అన్వేషణలో మోషే ధర్మశాస్త్రము ద్వారా అపరాధమును విస్తరింపజేసినా దేవుని ఉద్దేశ్యమును చూడగలిగాడు. క్రీస్తునందు లోకమునకు అందించబడిన కృపను ఘనపరచుట దేవుని ఉద్దేశ్యమైయున్నది. ఇశ్రాయేలు యొక్క బహిరంగ తిరుగుబాటు మరియు వేషధారణతో కూడిన ధర్మశాస్త్రవాదము ఏర్పరచుకొనబడిన ప్రజలను అనేక శతాబ్దముల పాటు దేవుని తీర్పు క్రింద చెరలో ఉంచాయి. అయితే ఇశ్రాయేలు యొక్క చెర చరిత్రలో దేవుని కృప యొక్క అత్యంత అద్భుతమైన ప్రదర్శనకు దారితీసింది — అంత్య దినములలో క్రీస్తు యొక్క ప్రత్యక్షత. రోమా 5:20లో పౌలు వ్రాసినట్లుగా, "అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను ... కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలునిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను."

ఇలా చెప్పుట ద్వారా, క్రీస్తు అనుచరుల కొరకు మోషే ధర్మశాస్త్రము యొక్క నైతిక ఔచిత్యమును క్రీస్తు రాకడకు ముందు యుగమునకు చెందినదిగా పౌలు ప్రక్కనబెట్టాడు అని మనము ఒక క్షణం కూడా అనుకోకూడదు. బదులుగా, పాత నిబంధనలోని నైతిక బోధనలు క్రైస్తవులకు అనువర్తించబడాలిగాని, క్రీస్తునందు అంత్య దినములలో నివసించుట కొరకు క్రొత్త నిబంధన ప్రాధాన్యతల యొక్క వెలుగులో

అనువర్తించబడాలి. క్రీస్తు అనుచరుల కొరకు మోషే ధర్మశాస్త్రము యొక్క నైతిక బోధనల యొక్క నిలిచియుండు అధికారమును పౌలు ఉద్ఘాటించిన రెండు వాక్యభాగములను పరిగణిద్దాము. గలతీ. 5:14లో, విశ్వాసులు ప్రేమను ఎందుకు అన్వేషించాలో వివరించుటకు పౌలు లేవీ. 19:18ని ఉపయోగించాడు. అతడు ఇలా పలికాడు:

> ధర్మశాస్త్ర మంతయు— నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమైయున్నది (గలతీ. 5:14).

గలతీ. 5:22-23లో ధర్మశాస్త్రమును గూర్చి ఇలాంటి ప్రస్తావనే కనిపిస్తుంది. అతడు ఇక్కడ చెప్పినట్లుగా:

> అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము. ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. (గలతీ 5:22-23).

> ధర్మశాస్త్రమును గూర్చి పౌలు కలిగియున్న అభిప్రాయము సంక్లిష్టమైనది. పౌలు పత్రికలను త్వరితముగా చదువుట ద్వారా, పౌలు ధర్మశాస్త్రమునకు విరోధిగా ఉన్నాడని మనము నిర్ధారించవచ్చు, మరియు సంఘ చరిత్ర అంతటిలో చాలామంది అతనిని ఇలానే అర్థము చేసుకున్నారు. వాస్తవానికి, ధర్మశాస్త్రము మరియు కృపకు మధ్య వ్యతిరేకత ఉన్నది అన్నట్లు మనము ధర్మశాస్త్రము యొక్క ఆధీనములో లేము, మనము కృపకు ఆధీనములో ఉన్నాము అని చాలాసార్లు చెబుతుంటాము. అయితే పౌలు చెప్పు మాటలను అర్థము చేసుకొనుటకు, మనము మరింత దగ్గరగా చూడాలి. మొదటిగా, పౌలు విషయములో మనము రోమా. 7లో చూచునట్లు "ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞ కూడ పరిశుద్ధమైనదియు నీతిగలదియు ఉత్తమమైనదియునై యున్నది." మరియు అతడు దీనిని ఒకటి కంటే ఎక్కువసార్లు చెబుతాడు. రోమా. 2లో అతడు "జ్ఞానసత్యస్వరూపమైన ధర్మశాస్త్రము" అని పిలచుచున్నాడు. మరొక మాటలో, ధర్మశాస్త్రము దేవుడు ఎవరు మరియు మనము ఏమైయుండాలి అను విషయములను గూర్చి మనకు ఒక చక్కటి చిత్రమును ఇస్తుంది. ధర్మశాస్త్రము యొక్క మూల విషయమును గూర్చి ఆలోచించండి, "నీ దేవుడైన ప్రభువును నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణమనస్సుతోను, నీ పూర్ణ శక్తితోను, నీ పూర్ణవివేకము తోను ప్రేమింపవలె[ను] ... నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెను." ... అయితే మనము సమస్యలను ఎక్కడ ఎదుర్కొంటాము అంటే ధర్మశాస్త్రము పాపపు ప్రజలకు ఇవ్వబడినది, కాబట్టి మనము ఏమై

> యుండాలో, మరియు ఎలా ఉండాలో ధర్మశాస్త్రము మనకు తెలియజేస్తుంది. అయితే పాపపు ప్రజలుగా మనము దానిని చేయము. కాబట్టి, మనము ఏమి చేయుటలేదో కూడా ధర్మశాస్త్రము మనకు బోధిస్తుంది. ఆ కారణము చేత, అది శిక్షకు కారణమవుతుంది; అది మన దోషమును స్థిరపరుస్తుంది. దీనికి తోడు, ప్రధానముగా, ధర్మశాస్త్రము పేజీ మీద ఉన్న అక్షరములను మాత్రమే పోలియున్నది. మనము ఏమిచేయాలో అది మనకు చెబుతుంది; ఏమి చేయకూడదో అది మనకు చెబుతుంది, కాని మనలను ఒక పని చేయునట్లు పురికొల్పు మరియు ఒక పని చేయకుండునట్లు ఆపు శక్తి దానికి లేదు... ఇందుమూలముగానే పౌలు ఆత్మ మీద ఎంతో ఉద్ఘాటన పెడతాడు. ఎందుకంటే మనము ఏమి చేయాలో ఒకవేళ ధర్మశాస్త్రము మనకు చెబితే, ఆత్మ మాత్రమే క్రీస్తు నీతిని, ధర్మశాస్త్రమునకు క్రీస్తు యొక్క విధేయతను సాధ్యపరచగలదు, తద్వారా మనము ధర్మశాస్త్రము మనలను పిలచు విధముగా జీవించగలము. దీనినే పౌలు ఆత్మ ఫలము అని పిలుస్తాడు.
>
> — డా. డొనాల్డ్ విట్నె

## క్రీస్తుతో ఐక్యత

పౌలు రచన యుగాంతశాస్త్రము మీద అతని కేంద్ర దృక్పధము మీద ఆధారపడియుండిన నాల్గవ మార్గము, క్రీస్తుతో విశ్వాసుల యొక్క ఐక్యత మీద దృష్టిపెట్టుట అయ్యున్నది. గలతీయలోని అబద్ధ బోధకులు గలతీయులకు తమ రక్షణను గూర్చి వ్యక్తిగత విధానములలో ఆలోచించునట్లు ప్రోత్సహించారు. సున్నతి మరియు మోషే ధర్మశాస్త్రములో నుండి వారు అభివృద్ధి చేసిన ఇతర సంప్రదాయముల మీద వారి దృష్టి, రక్షణను నీతిగా జీవించుటకు మరియు ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట ద్వారా నీతిని సంపాదించుకొనుటకు ప్రతి వ్యక్తి చేయు ప్రయత్నముగా కుదించివేశాయి. ఫలితంగా, పురుషులు, స్త్రీలు, మరియు పిల్లలు తమ వ్యక్తిగత యోగ్యత ద్వారా దేవుని ఎదుట నిలబడుటకు విడిచిపెట్టబడినారు. అయితే నీతిమంతులుగా తీర్చబడుట లేక నీతిగల జీవితము ఏవి కూడా ఈ విధముగా సాధించబడలేవు అని పౌలు నొక్కి చెప్పాడు. క్రీస్తుతో ఐక్యత ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట మరియు నీతిగల జీవితము కలగాలి. గలతీయులకు 3:26-29లో పౌలు ఈ విధంగా మాట్లాడుతాడు:

> యేసు క్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు . క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీలో అనేకులు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు, యేసుక్రీస్తునందు

> మీరందరును ఏకముగా ఉన్నారు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాముయొక్క సంతానమైయుండి వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు (గలతీయులకు 3:26-29).

ప్రతి ఒక్కరు తమ సొంత యోగ్యత ద్వారా దేవుని ఎదుట అయితే నిలబడతారు లేకపోతే పడిపోతారు కాబట్టి సంఘములోని కొందరు విశ్వాసులు ఇతరుల కంటే ఉత్తములు అని గలతీయలోని అబద్ధ బోధకులు బోధించారు. కాని వారు పొరపాటుపడ్డారు. అయితే వాస్తవమేమిటంటే, "మనము క్రీస్తును ధరించుకొనియున్నాము"; మనము "క్రీస్తునందున్నాము." ఈ విధముగా మనము క్రీస్తుతో ఐక్యత కలిగియున్నాము కాబట్టి, దేవుడు క్రైస్తవులను స్వయంగా వారే క్రీస్తు అన్నట్లు చూస్తాడు. మరియు క్రీస్తు పూర్తిగా నీతిమంతుడు మరియు పరిశుద్ధుడు కాబట్టి, నీతిగలవాడు మరియు అబ్రాహాము ఆశీర్వాదములన్నిటికీ అర్హుడు కాబట్టి, దేవుడు మనలను దేవుని ఆశీర్వాదమునకు అర్హులుగాను, అదే విధమైన నీతి, పరిశుద్ధత గలవారిగాను చూస్తాడు.

మరోసారి, పౌలు దృష్టికోణము తన యుగాంతశాస్త్రములో నుండి వెలువడుతుంది. తీర్పుతో కూడిన ఈ యుగము నుండి ఆశీర్వాదము గల రాబోవు యుగములోనికి మార్పు క్రీస్తు జీవితము, మరణము మరియు పునరుత్థానము ద్వారా జరుగుతుంది అని పౌలు బోధించాడు. స్వయంగా అతడు ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట ద్వారా, క్రీస్తు విశ్వాసులందరి కొరకు ధర్మశాస్త్రము యొక్క అవసరతలను నెరవేర్చాడు. విశ్వాసుల స్థానములో ఆయన మరణించుట ద్వారా — వారి పక్షమున ధర్మశాస్త్రము యొక్క శాపములను సహించుట ద్వారా — పాపమునకు జీతము మరణము అను ధర్మశాస్త్రము యొక్క అవసరతను క్రీస్తు నెరవేర్చాడు. విశ్వాసుల కొరకు తాను పొందిన పునరుత్థానము ద్వారా, క్రీస్తు, మరియు ఆయన ఎవరి కొరకు మరణించారో వారు, మహిమకు యోగ్యతగా తండ్రి ద్వారా విమోచించబడ్డారు. ఫలితంగా, విశ్వాసులు విశ్వాసము ద్వారా క్రీస్తుతో ఐక్యపరచబడినప్పుడు, వారే స్వయంగా క్రీస్తు అను విధముగా దేవుడు వారి తట్టు చూస్తాడు, మరియు దాని ఆధారముగా ధర్మశాస్త్రము అను శాపము విషయములో క్రీస్తుతో చచ్చినవారిగాను, రాబోవు యుగమునకు చెందిన నూతన జీవితములోనికి క్రీస్తుతో లేపబడినవారిగాను వారిని పరిగణిస్తాడు. గలతీయలో ఉన్న అబద్ధ బోధకులను అనుసరించుట అంటే అబ్రాహామునకు చేయబడిన వాగ్దానముగా క్రీస్తు యొక్క కేంద్ర భూమికను తిరస్కరించుట అయ్యున్నది. ప్రతి వ్యక్తి నీతి అను ఆశీర్వాదమును అతని లేక ఆమె మానవ ప్రయత్నము ద్వారా అన్వేషించుట అయ్యున్నది. అయితే పౌలు రక్షణలోని ప్రతి కోణమును తీసుకొనివచ్చు అబ్రాహాము సంతతిగా క్రీస్తును చూసి, క్రీస్తుతో ఐక్యపరచబడుట ద్వారా మాత్రమే విశ్వాసులు దేవుని ఆశీర్వాదములన్నిటిని పొందుకుంటారు అని స్పష్టము చేశాడు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

## పరిశుద్ధాత్మ

పౌలు యొక్క వేదాంతశాస్త్ర దృక్పథములు అతడు గలతీయులకు వ్రాసిన పత్రికను నడిపించిన ఐదవ విధానము క్రైస్తవ జీవితములో పరిశుద్ధాత్మ యొక్క భూమికను చర్చించుటలో కనబడుతుంది. దీనిని అనేకసార్లు అశ్రద్ధ చేసినప్పటికిగాని, పరిశుద్ధాత్మ యొక్క భూమిక అతడు ఈ పత్రికను వ్రాయుచుండగా పౌలు యొక్క ముఖ్య అంశములలో ఒకటైయున్నది. గలతీయులకు వ్రాసిన పత్రిక 3:1-3లో పరిశుద్ధాత్మ యొక్క భూమికను పౌలు ఉద్ఘాటించిన విధానమును వినండి, అక్కడ అతడు గలతీయలోని అబద్ధ బోధను మొదటిసారి వర్ణించాడు:

> ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? ... మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి, యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుదురా? (గలతీయులకు 3:1-3).

పరిశుద్ధాత్మ మీద ఆధారపడి తమ క్రైస్తవ జీవితములను ఆరంభించి, తమ సొంత మానవ ప్రయత్నము మీద ఆధారపడునట్లు భ్రమపెట్టబడిన గలతీయులను చూసి పౌలు ఆశ్చర్యపోయాడు. పరిశుద్ధాత్మ కార్యము మరియు మానవ ప్రయత్నము వలన చేయు శరీర కార్యముల మధ్య పౌలు వ్యత్యాసము చూపిన ఒక స్థలము గలతీ. 5:16-26. అక్కడ, శరీరము మరియు ఆత్మ మధ్య అతడు గొప్ప వ్యత్యాసమును చూపాడు. అక్కడ పౌలు పాపపు స్వభావము లేక మానవ శారీరిక ప్రయత్నము శరీరము యొక్క పాపపు స్వభావము, మరియు ఆత్మ ఫలము మధ్య వ్యత్యాసము చూపాడు. గలతీ. 5:19-21లో, అతడు శరీర కార్యములను ఈ విధముగా తెలిపాడు: "అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, [మరియు] అల్లరితోకూడిన ఆటపాటలు." అయితే గలతీ. 5:22, 23లో అతడు పరిశుద్ధాత్మ ఫలమును ఈ విధముగా వివరించాడు: "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, [మరియు] ఆశానిగ్రహము."

గలతీయ సంఘములలోని విభజన పౌలును తీవ్రంగా కలవరపరచింది. విభజన వలన కలిగిన కల్లోలమునకు బదులుగా క్రీస్తు సంఘమునకు తగినదైన ఐక్యత ఉండాలని అతడు కోరాడు. ఈ ఐక్యత స్థిరపరచబడాలని అతడు ఎలా పిలుపునిచ్చాడు? శరీరము ద్వారా కాదు. శరీరము మీద ఆధారపడుట సంఘములో అన్ని రకముల సమస్యలకు దారితీస్తుంది. ఐక్యతకు మార్గము పరిశుద్ధాత్మ మీద ఆధారపడుట అయ్యున్నది. మరియు మనకు తెలిసినట్లే, ప్రతి చోట దేవుని ప్రజల మీద పరిశుద్ధాత్మ యొక్క కుమ్మరింపు క్రీస్తు పరలోకమునకు ఆరోహణమైనప్పుడు సంఘమునకు ఇచ్చిన అద్భుతమైన బహుమానమైయున్నది.

రాబోవు యుగములో, దేవుడు పాత నిబంధనలో చేయని విధములుగా తన ఆత్మను కుమ్మరిస్తాడు అని యోవేలు 2:28లోని ప్రవచనము స్పష్టముగా వ్యక్తపరుస్తుంది:

> తరువాత నేను సర్వజనులమీద నా ఆత్మను కుమ్మరింతును; మీ కుమారులును మీ కుమార్తెలును ప్రవచనములు చెప్పుదురు; మీ ముసలివారు కలలుకందురు, మీ యౌవనులు దర్శనములు చూతురు (యోవేలు 2:28).

క్రీస్తు వచ్చుటకు ముందు కూడా పరిశుద్ధాత్మ విశ్వాసులతో ఉండెను, మరియు విశ్వాసులు దేవునికి నమ్మకముగా ఉండునట్లు ఆయన వారిని బలపరచాడు. అయితే, ఆ కాలములో, ఆయన గొప్ప నింపుదల మరియు విశేషమైన వరములు కొన్ని ప్రత్యేకమైన సందర్భాలలో మినహా ప్రవక్తలు, యాజకులు మరియు రాజులు వంటి తగుమాత్రపు ప్రజలకు మాత్రమే పరిమితమైయుండేవి. ఈ భావనలో, పాత నిబంధన సన్నిధి పాత నిబంధనలో తక్కువ నాటకీయముగాను, తక్కువ అతిశయపరచునదిగాను ఉండేది. అయితే రాబోవు యుగములో, పరిశుద్ధాత్మ సమస్త ప్రజలు మరియు విశ్వాసుల సమూహముల మీద కుమ్మరింపబడుతుంది అని యోవేలు ప్రవచించాడు. మరియు అపొస్తలుల కార్యము 2లో మనము నేర్చుకొనునట్లు, యోవేలు ప్రవచనము పెంతెకొస్తు దినమందు నెరవేర్చబడుట ఆరంభమైనది. ఆ సమయమందు, నాటకీయమైన రీతిలో తన ప్రజలందరి మీద తన ఆత్మను కుమ్మరించుటను దేవుడు ఆరంభించి, రాబోవు యుగము యొక్క నిరీక్షణ వాస్తవము అయినది అని సూచించాడు.

అయితే గలతీయలో, అబద్ధ బోధకులు తమ సొంత మానవ ప్రయత్నముల మీద ఆధారపడియుండమని గలతీయులకు ఉపదేశించారు. క్రొత్త నిబంధన కాలములో ఆత్మ యొక్క ధారాళమైన వరములను మరియు నడిపింపును వారు తిరస్కరించారు. క్రీస్తు రాబోవు యుగమును ఆరంభించినప్పుడు తెచ్చిన పరిశుద్ధాత్మ అను గొప్ప ఆశీర్వాదమును గ్రహించుటలో వారు విఫలమయ్యారు. దీనికి స్పందనగా, క్రీస్తుకు చెందినవారు పరిశుద్ధాత్మను ఆయన శక్తి యొక్క పూర్ణతలో కలిగియున్నారు అని పౌలు గలతీయులకు జ్ఞాపకము చేశాడు. క్రీస్తు అనుచరులు ఆత్మ శక్తి మీద ఆధారపడినప్పుడు, వ్యక్తిగత భక్తి మరియు సంఘములో ఐక్యతను కలిగించుటకు ఆయన వారి మధ్య సంచరిస్తాడు.

## నూతన సృష్టి

అంత్య దినములను గూర్చిన తన సిద్ధాంతము మీద పౌలు అతిగా ఆధారపడు చివరి స్థలము, నూతన సృష్టి అను ఆలోచనను అతడు ఉపయోగించుటలో అయ్యున్నది. ఈ సిద్ధాంతము ఈ పత్రిక యొక్క ముగింపు మాటలలో కనిపిస్తుంది. గలతీ 6:15-16లో పౌలు వ్రాసిన మాటలను వినండి:

> క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు. ఈ పద్ధతి చొప్పున నడుచుకొను వారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక (గలతీయులకు 6:15-16).



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి

అనేక విధాలుగా, ఈ మాటలు గలతీయులకు వ్రాసిన పత్రికలో అందించిన దృష్టికోణము అంతటిని సంగ్రహిస్తాయి. పౌలు దృక్పథములో, క్రీస్తు రాకతో ఒక వ్యక్తి సున్నతి పొందాడా లేదా అను విషయమునకు ప్రాముఖ్యత లేకుండా పోయింది కాబట్టి, తన విరోధులు సున్నతిని చాలా పెద్ద విషయము చేస్తున్నారు. బదులుగా, ప్రతి వ్యక్తి "నూతన సృష్టి"లో భాగమైయ్యాడా లేదా అనునది అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

క్రీస్తు ద్వారా ఎస్కటన్ లేక "అంత్య దినములు" వచ్చియున్నవి అని పౌలు నమ్మిన ఒక మార్గము, క్రీస్తు సర్వ సృష్టిని నూతన సృష్టిగా మార్చుటనూ ఆరంభించుట అయ్యున్నది అని మీరు జ్ఞాపకము చేసుకొనవచ్చు. ఈ నూతన క్రమము దేవుని ప్రజలకు ఎంత అద్భుతమైన ఆశీర్వాదములను కలిగించింది అంటే, అది పాత సృష్టిలోని మార్గములన్నిటిని పూర్తిగా ఆవరించేసింది. క్రీస్తు రాకకు ముందు జీవన విధానములలోనికి తిరిగివెళ్లుటకు బదులుగా, ప్రతి విశ్వాసి నూతన సృష్టిని గూర్చి ఆలోచించువానిగా ఉండాలి. పౌలు దినములు మొదలుకొని క్రీస్తు రాకడ వరకు, ప్రతి క్రీస్తు అనుచరుడు నూతన సృష్టిలో జీవితమును గూర్చి ఎక్కువగా ఆలోచించాలి. మరియు పౌలు దీనిని తెలుపునట్లు, ఇట్టి నిర్ణయమును తీసుకొనువారు నిజముగా "దేవుని ఇశ్రాయేలు" అయ్యున్నారు.

## ముగింపు

ఈ పాఠములో, గలతీయ సంఘములో తలెత్తిన సమస్యలకు పౌలు స్పందించిన విధానమును మనము చూశాము. గలతీయలో సున్నతి విషయములో తలెత్తిన వివాదమును, పౌలు గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క నిర్మాణము మరియు విషయములను, మరియు గలతీయలో తలెత్తిన సమస్యలకు పౌలు ఇచ్చిన స్పందన యుగాంతశాస్త్రము మీద అతడు కలిగియుండిన కేంద్ర వేదాంతశాస్త్ర దృక్పథములలో నుండి ఆవిర్భవించాయని మనము చూశాము.

నేడు మనము గలతీయులకు వ్రాసిన పత్రికను విశ్లేషించుచుండగా, పౌలు తన వాస్తవిక శ్రోతలను వారి సమస్యలలో నుండి ఎలా నడిపించాడో మాత్రమే మనము చూడముగాని, ఈ పత్రిక నేడు మనతో ఎలా మాట్లాడుతుందో కూడా చూస్తాము. ఆధునిక క్రైస్తవులు మరలా మరలా గలతీయుల వలె జీవించుటకు శోధింపబడతారు. క్రీస్తు సాధించిన విషయములను మనము తక్కువ అంచనా వేసి, మన సొంత ప్రయత్నముల వైపుకు తిరుగుతాము. దేవుని కృప మరియు పరిశుద్ధాత్మ మీద ఆధారపడుటకు బదులుగా, మన సత్క్రియల ద్వారా దేవుని దృష్టిలో నీతిగా ఉండుటకు ప్రయత్నిస్తాము. అయితే క్రీస్తునందు కలిగినదానిని మనము హత్తుకొనిన యెడల, క్రీస్తు సువార్త నిజముగానే సువర్తమానము అయ్యున్నది అని మనము కనుగొంటాము. ఆయనను నమ్ము ప్రతి ఒక్కరి కొరకు క్రీస్తు రాబోవు యుగము యొక్క ఆశీర్వాదములను కొనితెచ్చాడు. మరియు అనుదినము మనము క్రీస్తునందు నూతన

సృష్టి యొక్క ఆశీర్వాదములలో జీవించుటకుగాను ఆయన మనకు పరిశుద్ధాత్మ కుమ్మరింపును అనుగ్రహించాడు.



వీడియోలు, స్టడీగైడ్స్ మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి